సత్యం, సమర్థత, విశ్వసనీయత WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం 30 మే 2026

సంపుటి: 17 | సంచిక: 152
పేజీలు: 08 | వెల: రూ.2:00


Published from Hyderabad, Vijayawada.

## మీ నియంత్రణకు అంగీకరించం

- హర్మూజ్ పై ఇరాన్- ఒమన్ పెత్తనం
- ఒమాన్‌కు ట్రంప్ గట్టి హెచ్చరికలు



న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం): అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి హర్మూజ్ జలసంధి చుట్టూ తీవ్రరూపం దాల్చాయి. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు అత్యంత కీలకమైన జలసంధిపై టోల్ వ్యవస్థ అమలు చేసే ప్రయత్నాలను అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. ముఖ్యంగా ఇరాన్‌తో కలిసి ఒమన్ అలాంటి చర్యలకు మిగతా 2 లో..



## 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ప్లాట్ల నిర్మాణం

**గృహనిర్మాణ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్,మే29(సాక్ష్యం): 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ప్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ ఎ÷–లాట్లు నిర్మించేందుకు మిగతా 2 లో..



## ఆయిల్ పామ్ అమలులో తెలంగాణ అగ్రస్థానం

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్,మే29(సాక్ష్యం): ఆయిల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్– ఆయిల్ పామ్ అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మిగతా 2 లో..



## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

**కాంగ్రెస్ తీరుపై హరీష్ రావు ఆగ్రహం**

హైదరాబాద్,మే29(సాక్ష్యం): రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు మిగతా 2 లో..

# అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావచ్చు

- దళితులు, మహిళల ఓట్లు పోయే అవకాశం
- పార్టీ కేడర్ సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి
- మంత్రులు పార్టీ కార్యక్రమాలకై పని చేయాలి
- ప్రతి 10 రోజులకు ఒక రోజు కేటాయించాలి
- క్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను కలవాలి
- నేనుకూడా పార్టీ కార్యకర్తలను కలుస్తా..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సెక్యులర్ ఓటు బ్యాంకు తొలగించే కుట్ర
- ఎస్ఐఆర్ పేరిట బీజేపీ ప్రభుత్వం దగా
- సర్‌పై సమాలోచన కోసమే సమావేశం
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపణ
- గాంధీభవన్‌లో సర్‌పై అవగాహన తరగతులు
- సమావేశానికి హాజరైన మీనాక్షి నటరాజన్



"సర్" విషయంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు అప్రమత్తంగా ఉండాలి. ఈ ప్రక్రియలో లంబాడి, ఆదివాసీ, వలస కార్మికులు, మహిళలు, దళితులు, మైనారిటీల ఓట్లు తొలగించే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో బూత్ లెవల్లో అప్రమత్తంగా ఉండి, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించ కుండా చూడాలి. నాతో సహ ఇక పై మంత్రులు నెలకు మూడు రోజులు కార్యకర్తల కోసం సమయం కేటాయించాలి. ఆ రోజు మొత్తం క్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను నేరుగా కలవాలి. ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాల్సిందే. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదు.



**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మే29(సాక్ష్యం): ఎస్ఐఆర్‌పై అందరూ అవగహన పెంచుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాలు, అడ్వైజరీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. ఎస్ఐఆర్.. లంబాడీలు ,ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా మంది వలస పోయారని తెలిపారు. మహిళలకు కూడా ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావచ్చునన్నారు. ఎస్ఐఆర్ వల్ల దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందని ఆందోళన చెందారు. ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా సీఎం సూచించారు. బూత్ ఎన్‌రోలర్ల సహాయంతో గతంలో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేయించామని వివరించారు. మిగతా 2 లో..

# నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది?



యూపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి

విద్యార్థుల ఆందోళనకు బాధ్యులెవరు?

నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం): నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది. అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్–యూజీ పరీక్ష కోసం కొత్త మిగతా 5 లో..

## దోషులను వదలం

- వారిని కఠినంగా శిక్షించి తీరుతాం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం): నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యూజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్నపత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్–ట్రాక్ కోర్టులలో విచారిస్తామని.. తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నారు.నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మిగతా 5 లో..

## సిద్దరామయ్య రాజీనామా ఆమోదం

- ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరిన గవర్నర్
- జూన్ 1 లేదా 4న డీకే ప్రమాణస్వీకారం!!
- అధిష్టానం ముందు సిద్ధ సరికొత్త ప్రతిపాదన!
- ప్రభుత్వం, పార్టీకి సమన్వయ కమిటీకి సిఫార్సు

న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించారు. దీంతో ప్రస్తుత మంత్రిమండలి కూడా తక్షణమే రద్దయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యను గవర్నర్ కోరారు. మరోవైపు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియను పూర్తి చేసేందుకు అధిష్ఠానం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గురువారం రాత్రే ఢిల్లీ చేరుకున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మిగతా 2 లో..




## చివరి గింజ వరకు

# కొనుగోలు చేస్తాం

- తెలంగాణలో అంచనాను మించి ధాన్యం ఉత్పత్తి
- అయిన ఆచివరి గింజ వరకు కొంటూనే ఉన్నాం
- తడిసిన ధాన్యం సైతం కొని రైతులను ఆదుకున్నాం
- అదనపు కొనుగోళ్లకు రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం
- మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడి

హైదరాబాద్,మే29(సాక్ష్యం): దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఈ మాట కేంద్రమే చెప్పిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం అన్నారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే అదనంగా కొనుగోలు చేశాం అన్నారు. మిగతా 5 లో..

## ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు లేవు

**80శాతం ధాన్యం కుప్పల పేరుకున్నాయి**

**బీజేపీ భరోసా యాత్రలో విషయాలు గమనించాం**

**సీఎం రేవంత్‌కు అధికారుల పట్టు లేదన్న ఏలేటి**

హైదరాబాద్,మే29(సాక్ష్యం): రాష్ట్రంలో రైతాంగం పడుతున్న బాధలు తెలుసుకునేందుకు 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్ర చేపట్టామని అసెంబ్లీలో బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల పాటు అనేక జిల్లాల్లో పర్యటించి.. రైతాంగం ఆర్తనాదాలు విన్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు 80 శాతం పూర్తి అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. మిగతా 5 లో..




## తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

వెబ్‌సైట్‌లో అందుబాటులోకి ఫలితాలు

హైదరాబాద్,మే29(సాక్ష్యం): తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. మాసాబ్ ట్యాంక్ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శుక్రవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈసెట్‌లో మొత్తం 16,726 మంది అభ్యర్థులు (93.60 శాతం) క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే కౌన్సిలింగ్ షెడ్యూల్ మిగతా 5 లో..



## మాజీమంత్రి గాదె వెంకట్‌రెడ్డి కన్నుమూత

హైదరాబాద్,మే29(సాక్ష్యం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా వయోభారం, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. వెంకటరెడ్డి మృతిని ఆయన కుటుంబ సభ్యులు మిగతా 2 లో..

# సంపాదకీయం

## కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు

కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్– బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ–షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ధి పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పుడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత మిణుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్ధాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేకపోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్ఎస్ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 -52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పుకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం కొనసాగాయి. కానీ ఇప్పుడదంతా గత వైభవం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు. ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పుడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి. మొత్తంగా ఇప్పుడు కమ్యూనిస్టుల భవిష్యత్ ఏంటన్నది కాలమే చెప్పాలి. పినరయ్ విజయ్ లాంటి వారు కూతురుకు మేలు చేయడం కోసం అవినీతి బురద తొక్కడం కూడా కాల వైచిత్రమే.

## మాజీమంత్రి గాదె వెంకట్‌రెడ్డి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ధృవీకరించారు. వెంకటరెడ్డి మరణంపై పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1940 జూలై 10న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలో గాదె వెంకటరెడ్డి జన్మించాడు. ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ రాజకీయ అరంగ్రేటం చేశారు. 1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరుచూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆ తరువాత 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా.. 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండు సార్లు మద్దుకూరి నారాయణ రావుపై ఓడిపోయారు. 1983, 1985,1989 ఎన్నికల్లో వరుసగా ఓటమి చవిచూశారు. తిరిగి 1991 ఉప ఎన్నికల్లో అలాగే 1994 సార్వత్రిక ఎన్నికల్లో పరుచూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు.

## మీ నియంత్రణకు అంగీకరించం

మొదటిపేజీ తరువాయి..

సహకరిస్తే కఠిన ఆంక్షలు తప్పవని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. స్కాట్ బెసెంట్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో చేసిన పోస్టులో హర్మూజ్ జలసంధిపై టోల్ విధించే ప్రయత్నాలను అమెరికా ఏమాత్రం సహించదన్నారు. ఈ ప్రక్రియలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాగస్వామ్యం అయ్యే వ్యక్తులు, సంస్థలు, దేశాలపై ట్రెజరీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఒమన్ ఈ విషయాన్ని గమనించాలని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వాణిజ్య రవాణాను ఇరాన్ అడ్డుకునే ప్రయత్నాలను అన్ని దేశాలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఒమాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. హర్మూజ్ జలసంధిపై ఇరాన్– ఒమన్ నియంత్రణకు అమెరికా అంగీకరించదని స్పష్టం చేశారు. ఆ వ్యూహాత్మక జలమార్గంపై జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల మధ్య అమెరికా ట్రెజరీ శాఖ ఇరాన్‌కు చెందిన పర్షియన్ గల్ఫ్ స్ట్రైట్ అథారిటీపై ఆంక్షలు విధించింది. ఈ సంస్థ ద్వారా హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలపై అక్రమ టోళ్లు వసూలు చేస్తున్నారని అమెరికా ఆరోపిస్తోంది. ఈ నిధులు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు మళ్లుతున్నాయని తెలిపింది. దీంతో స్ట్రైట్ అథారిటీ స్పెషల్ డిజిగ్నేటెడ్ నేషనల్స్ జాబితాలో చేర్చింది. అమెరికా ప్రకారం, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలకు అనుమతులు ఇవ్వడం, రవాణా నియంత్రణ పేరుతో ఇరాన్ కొత్త వ్యవస్థను రూపొందించింది. అయితే ఇది భద్రత కంటే వాణిజ్య నౌకలపై ఒత్తిడి తీసుకురావడానికేనని వాషింగ్టన్ ఆరోపిస్తోంది. మరోవైపు ఇరాన్ మాత్రం సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం కొన్ని ఫీజులు సహజమేనని చెబుతోంది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ, హర్మూజ్ జలసంధిలో నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఒమాన్‌తో కలిసి ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. దీనిని బాధ్యతాయుత చర్యగా అభివర్ణించారు. ఇటీవలే పర్షియన్ గల్ఫ్ స్ట్రైట్ అథారిటీ అధికారిక ఎక్స్ ఖాతా ప్రారంభమైందని ఇరాన్ ప్రకటించింది. అయితే అమెరికా ఒత్తిడి నేపథ్యంలో ఒమాన్ వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ, ఒమాన్ రాయబారితో తాను మాట్లాడినట్లు తెలిపారు. హార్మూజ్ జలసంధిపై టోల్ విధించే ఎలాంటి ప్రణాళికలు లేవని ఒమాన్ హామీ ఇచ్చిందన్నారు. అమెరికాతో తమకు 200 ఏళ్లుగా మంచి సంబంధాలు ఉన్నాయని, వాటిని కొనసాగించాలని ఒమాన్ కోరుకుంటోందని చెప్పారు. ఒమాన్ వ్యక్తులు లేదా ఆర్థిక సంస్థలు ఆంక్షలకు గురయ్యే పరిస్థితి రావద్దని కూడా ఒమాన్ భావిస్తున్నట్లు వెల్లడించారు.




# అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

ఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సన్మానం చేయించామన్నారు. గతంలో కాంగ్రెస్ సభ్యత్వంలో కీలక పాత్ర పోషించిన ఎన్ రోలర్స్‌ను ఎస్ఐఆర్ విషయంలో పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇన్చార్జిను నియమించి నిరంతరం పర్యవేక్షించామని చెప్పారు. ఎస్ఐఆర్ కోసం 119 నియోజకవర్గాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్చార్జిలను నియమించాల్సి ఉందని వివరించారు. అసెంబ్లీ ఇంచార్జిలు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందేనని చెప్పారు.

ఇంచార్జిలు కరెక్ట్‌గా పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా చూడొచ్చునని నేతలకు సీఎం రేవంత్ వివరించారు. ఇన్చార్జి మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజు పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను ఇన్చార్జి మంత్రులు కలవాల్సి ఉందని వివరించారు. తాను కూడా 10 రోజులకోసారి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తానని చెప్పారు. నెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం సమయం ఇస్తానని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేయాల్సిందే నేతలకు స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు.. ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందేనని.. చివరకు తనతోపాటు ఎవరికి మినహాయింపు లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. మాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకోవాలని నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దాదాపుగా నామినేటేడ్ పోస్టులను భర్తీ చేశామని వివరించారు. పార్టీ తరుపున ఇప్పుడు వేలాది మంది సర్పంచ్‌లు ఉన్నారని.. అలాగే మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు కూడా ఉన్నారని పేర్కొన్నారు. వలస పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడాల్సి ఉందన్నారు. పార్టీ నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే.. కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్తారని వివరించారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో బాధ్యతలు అప్పగించాలని పార్టీలోని ముఖ్య నేతలకు సూచించారు. హైదరాబాద్ నగర పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పైన అసెంబ్లీల వారీగా సమావేశాలు పెట్టాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ఎస్ఐఆర్‌పైన మహిళా కాంగ్రెస్ తరఫున క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించాలని పార్టీలోని నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని.. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ టార్గెట్ చేసిందని.. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సర్‌పై సమాలోచన కోసమే సమావేశం ఏర్పాటు చేశాం. సంఘటన సృజన్ అభియాన్‌లో భాగంగా నూతన డీసీసీల ఎంపిక జరిగింది. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోంది. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ పేరిట సెక్యులర్ ఓట్లను తొలగించే ప్రక్రియ చాలా పకడ్బందీగా చేస్తోందని ఆరోపించారు.బంగాల్‌లో సుమారు 93 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. అయితే అప్పీల్ చేసుకొనేందుకు కేవలం 30 లక్షల మందికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. సుమారు 62 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలని ఆరోపించారు. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని పార్టీ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్లకు కాపాడుకొనేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు పూర్తి అవగాహన ఉన్న వారిని నియమించినట్లు తెలిపారు. నేతలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు.

## సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేకంగా సమావేశమై కొత్త ప్రభుత్వంపై చర్చిస్తున్నారు. మరోవైపు సిద్ధరామయ్య ప్రయాణిస్తున్న విమానం ప్రతికూల వాతావరణం వల్ల మొదట జైపూర్‌కు మళ్లించారు. దీంతో కాస్త ఆలస్యంగా ఆయన కూడా ఢిల్లీ చేరుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీకి సిద్ధమయ్యారు.కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై ఢిల్లీ విమానాశ్రయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సిద్ధరామయ్య క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. శాసనసభ పక్షం, పార్టీ హైకమాండ్ కలిసి కొత్త నాయకుణ్ని ప్రకటిస్తాయని స్పష్టం చేశారు. తనకు రాజ్యసభ సీటు ఆఫర్ వచ్చినట్లు జరుగుతున్న ప్రచారంపై మాత్రం ఆయన స్పందించలేదు. ఆ ప్రశ్నకు సమాధానం దాటవేస్తూ నేరుగా ముందుకు సాగిపోయారు. డీకే శివకుమార్ కూడా అధిష్ఠానంతో చర్చల తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని మీడియాకు తెలిపారు.మరోవైపు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. డీకే. శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు దాదాపు మార్గం సుగమమైంది. మంత్రివర్గ కూర్పు, సిద్ధరామయ్య డిమాండ్లపైనే అధిష్ఠానంతో ఆయన చర్చిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇవి కొలిక్కి వస్తే ఆయన ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. జూన్ 1 లేదా 4వ తేదీన ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందంటూ పార్టీల వర్గాల ద్వారా తెలుస్తోంది.

కాగా.. డీకే శివకుమార్ బాధ్యతలు స్వీకరించడానికి ముందే... పార్టీలో ఆధిపత్యం కోసం అలాగే, రేపు ఆయన సీఎం అయ్యాక పాలనపరంగానూ తమ పట్టు నిలుపుకునేందుకు సిద్ధరామయ్య ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. నిన్న రాజీనామా చేసిన అనంతరం సిద్ధరామయ్య తన కుమారుడితో కలిసి ఢిల్లీకి చేరుకున్నారు. ఈరోజు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీని కలిసి తన కుమారుడికి కీలకమైన శాఖలు అప్పగించాలని కోరారు. తాజాగా ఆయన అధిష్ఠానం ముందు మరో కీలక ప్రతిపాదన ఉంచారు. కర్ణాటక ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ మధ్య సమన్వయం చేయడానికి ఒక కోఆర్డినేషన్ కమిటీని వేయాలని, తనకు ఛైర్మన్ బాధ్యతలను అప్పగించాలని కాంగ్రెస్ పెద్దల ముందుకు ప్రతిపాదన తీసుకువెళ్లారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయ కమిటీ ఉంటే బాగుంటుందని సూచించారు. 2018లో కాంగ్రెస్–జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం హయాంలో సిద్ధరామయ్య సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో, ఇప్పుడు మరోసారి ఈ ప్రతిపాదనను తెరమీదకు తీసుకువచ్చారు. అయితే పార్టీకి సొంతగా మెజారిటీ ఉన్న నేపథ్యంలో సమన్వయ కమిటీ అవసరం లేదని అధిష్ఠానం చెప్పినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని అటకెక్కించారని, రైతు బంధు బంద్ చేశారని, పంట బోనస్ బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

## ఆయిల్ పామ్ అమలులో తెలంగాణ అగ్రస్థానం

మొదటిపేజీ తరువాయి..

అగ్రస్థానంలో సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జాతీయ ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ వాటా 36 శాతంగా నమోదయిందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2021–2026 మధ్య దేశంలో 2.73 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు అయిందని తెలిపారు. అందులో 98,112 హెక్టార్లతో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల కృషితోనే ఈ అగ్రస్థానం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం1.16 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని చెప్పారు. 79,448 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులకు ఎకరాకు రూ.2 నుంచి 3 లక్షల వార్షిక ఆదాయం అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు రూ.23,501/ మెట్రిక్ టన్ను గిట్టుబాటు ధరగా ఉందని తెలిపారు.

÷గుమతి సుంకం పెంపుతో ధర రూ.25,000 వరకు పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే 3 ప్రాసెసింగ్ మిల్లులు, మరో 7 నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. 2026?27లో అదనంగా 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు తెలిపారు. రైతుల ఆదాయ వృద్ధి ప్లస్ గ్రామీణ ఉపాధి పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

## 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ప్లాట్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ప్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ప్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎల్ఐజీ ప్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ప్లాట్ల నిర్మాణం చేపట్టనున్నారు.



# జాతీయ స్థాయిలో అరిస్టాటిల్ పీజీ కళాశాలకు ప్రతిష్టాత్మక విద్యా విశిష్టత అవార్డు

బెంగళూరు, మే 29, 2026(సాక్ష్యం): హైదరాబాద్‌కు చెందిన అరిస్టాటిల్ పీజీ కళాశాల (స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్) జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవాన్ని అందుకుంది. బెంగళూరులోని తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో బిగిన్‌అప్ వెంచర్స్ ఇండియా నిర్వహించిన ఎడ్యుకేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డ్స్–2026 కార్యక్రమంలో కళాశాలకు "ట్రస్టెడ్ అండ్ ఫ్యూచరిస్టిక్ బిజినెస్ & మేనేజ్‌మెంట్ స్టడీస్ కాలేజ్ ఆఫ్ ది ఇయర్–2026" అవార్డును ప్రదానం చేశారు. విద్యా ప్రమాణాలు, అకడమిక్ ప్రతిభ, సమర్థవంతమైన పరిపాలన, ఉత్తమ ప్లేస్‌మెంట్లు, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో అరిస్టాటిల్ పీజీ కళాశాల సాధించిన విశేష పురోగతిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించారు. దేశవ్యాప్తంగా 450కు పైగా విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రముఖులు పాల్గొన్న ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి సంస్థ తరపున అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని కళాశాల




యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు భాగస్వాములందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య, ఆవిష్కరణాత్మక బోధన, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కళాశాల నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సి.ఆర్. చంద్రశేఖర్, సీఏ కె. రఘు, డా. రాజా విజయ్ కుమార్, ప్రొఫెసర్ డా. అజయ్ చంద్రన్ సి.కె. ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. అలాగే షాజియా అవస్థి, సీఏ అర్జున్ కె.ఆర్., డా. వి. ప్రభుదేవ్, డా. పురుషోత్తం బంగ్ ప్యానెల్ చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ప్రొఫెసర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ, ఈ అవార్డు అరిస్టాటిల్ పీజీ కళాశాల విద్యా ప్రతిష్టకు, నాణ్యతకు, విశిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ గుర్తింపు సంస్థను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు

# జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలి

### 31న కార్మికులందరూ డిమాండ్ డేను పాటించాలి
### కార్మికులకు ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపు
### రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై డిమాండ్

హైదరాబాద్,మే29(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కార్మికులందరూ డిమాండ్ డేను పాటించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో–కన్వీనర్ బి.యాదగిరి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి చర్యలు చేపట్టి శాసనసభలో బిల్లు కూడా పాస్ చేసిందని గుర్తు చేశారు. కేవలం విలీన తేదీని ప్రకటించాల్సిన సమయంలో ప్రభుత్వాలు మారాయని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా మంత్రులతో కూడిన ఉపసంఘం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి అధికారికంగా ప్రకటన చేశారని తెలిపారు. ఇటీవల విలీనం కంటే ముందు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో కార్మికుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నదని అన్నారు. ఆర్టీసీ విలీనానికి అపాయింటెడ్ తేదీని తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2న ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరుతూ మే 31 న సింగిల్ డిమాండ్ పై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో, యూనిట్లలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిమాండ్ డే పాటించాలని పిలుపునిచ్చారు.


**U GRO క్యాపిటల్ లిమిటెడ్**
బి-17, నాల్గవ అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫీనిక్స్ మార్కెట్ సిటీ, కుర్లా (వెస్ట్), ముంబై- 400070

**స్వాధీనతా ప్రకటన (అనుబంధం IV (రూల్ 8(1) చూడండి) (స్థిరాస్తి కోసం)**

దిగువ సంతకందారు యుగ్రో క్యాపిటల్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్: బి-17, నాల్గవ అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫీనిక్స్ మార్కెట్ సిటీ, కుర్లా (వెస్ట్), ముంబై- 400070 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో కలిపి సెక్షన్ 13 (12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు అందులో పేర్కొన్న మొత్తాన్ని, దానికి సంబంధించిన వడ్డీతో సహా చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 తో కలిపి సదరు చట్టం యొక్క సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) కింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, కింద పేర్కొన్న రోజు, నెల మరియు సంవత్సరంలో ఇక్కడ కింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఈ ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరపరాదని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఈ ఆస్తికి సంబంధించి జరిపే ఎలాంటి లావాదేవీలైనా, నోటీసులో పేర్కొన్న మొత్తం మరియు దానికి సంబంధించిన వడ్డీ కొరకు యుగ్రో క్యాపిటల్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయి. తాకట్టు పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడమైనది.

| రుణగ్రహీత వివరాలు | డిమాండ్ నోటీసు | స్వాధీనం తేదీ |
|---|---|---|
| 1) శ్రీ దుర్గా పౌల్ట్రీ ఫాం<br>2) రాజేందర్ ముక్కెర<br>3) లత ముక్కెర<br>లోన్ అకౌంట్ నంబర్<br>UGJGTMS0000003756 | డిమాండ్ నోటీసు తేదీ 11/03/2026<br>అమౌంట్ రూ. 26,15,957.00/-<br>(రూపాయలు ఇరవై ఆరు లక్షల పదిహేను వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే)<br>06/05/2026 నాటికి | 28-05-2026 |

**తాకట్టు ఆస్తి:** జగిత్యాల, జిల్లా, మెట్‌పల్లి ఉప-జిల్లా రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, జిల్లా పరిషత్ జగిత్యాల, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్, మొగిల్‌పేట్ గ్రామం, మల్లాపూర్ మండలం వద్ద సర్వే నెం. 201/ఇ, 491 చ.గజాలు లేదా 410.52 చ.మీటర్లులోని యావత్తు. సరిహద్దులు :- తూర్పు: యాధవ సంగ భవనం, పశ్చిమం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తాండ్రాల జనార్ధన్ బహిరంగ స్థలం.

తేది: 30.05.2026, ప్రదేశం: తెలంగాణ — అధీకృత అధికారి, యుగ్రో క్యాపిటల్ లిమిటెడ్



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ **శ్రీ విజయ్ సింగ్, తండ్రి శ్రీ జి. భూపాల్ సింగ్** వారు **శ్రీ మాతం వెంకట రాఘవేంద్ర హనుమంత రావు తండ్రి లేట్ శ్రీ ఎం. సూర్యనారాయణ రావు** ద్వారా **శ్రీమతి ఎం. లక్ష్మి భర్త ఎం. వెంకట రాఘవేంద్ర హనుమంత రావు** పేరున ఎస్‌ఆర్‌ఓ, హైదరాబాద్ (ఆర్‌ఓ) వద్ద తేదీ: **22.02.1994 నాటి** ఒరిజినల్ రిజిస్టర్డ్ జిపిఎ (లింక్) డాక్యుమెంట్ నెం. **133/1994**తో క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన పత్రములను పోగొట్టుకోవడమైనది. ఒక వేళ ఎవరికైనా పైన తెలిపిన డాక్యుమెంట్ కనుగొనినచో క్రింద తెలిపిన కార్యాలయమునందు తెలియజేయవలసిందిగా/అందజేయవలసిందిగా కోరడమైనది. అంతేగాక నా క్లయింట్ సదరు షెడ్యూల్ ఆస్తిని తాకట్టు పెట్టుట ద్వారా రుణం పొందుటకు ఉద్దేశించినారు. ఇందుకు సంబంధించి ఎవరైన వ్యక్తికి సదరు ఆస్తిపై ఏవైన క్లయిము/ప్రయోజనము/వివాదములు ఉన్నచో ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా క్రింది సంతకముదారుకు తెలియజేయవచ్చును, విఫలమైనచో తదుపరి ఎటువంటి క్లయిములు/అభ్యంతరములు అనుమతించబడవని మరియు నా క్లయింటు దీనిపై ముందుకు సాగెదరు.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

హైదరాబాద్, సంజీవ రెడ్డి నగర్ వద్ద **125 చ॥గ॥ల** విస్తీర్ణముతో పాటు 1600 చ॥అ॥లతో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంస్తులను కలిగి ఉన్న మున్సిపల్ నెం. 7-1-277/251 (ఇంటి నెం. 335/సి) గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఆస్తి నెం. 320/సి, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ఆస్తి నెం. 7-1-277/250, **పడమర:** ఆస్తి నెం. 7-1-277/251/1.

పి. సంతోష్ కుమార్, న్యాయవాది
నెం. 1-8-506/2/ఎ/1, అద్నాన్ ఛాంబర్స్,
ప్రకాష్‌నగర్, బేగంపేట,
సికింద్రాబాద్-500016.
సెల్: 9440067560


# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాలి

### సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలం
### ప్రజలు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి
### రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దు: మంత్రి తుమ్మల

హైదరాబాద్,మే29(సాక్ష్యం): హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆర్గానిక్ మేళా ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, సాగు విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ÷ాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఆర్గానిక్ సాగు వైపు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఆహార పదార్థాలు రసాయనాల ప్రభావంతో కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుబడుల కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల సారవంతత దెబ్బతింటోందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం



ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రసాయనాలతో పండించిన పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజల్లో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులు వేగంగా విస్తరిస్తుండటానికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు, రసాయనాల ప్రభావం కూడా ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి వినియోగదారులు నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు.

÷-రజలు ఎంత ఎక్కువగా ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే, అంత ఎక్కువగా రైతులు సేంద్రియ సాగు వైపు ఆకర్షితులవుతారని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహార వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే సమాజానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు నశిస్తాయని, ఇది భూమి సారంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మంత్రి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.


**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
**రిజిష్టర్డ్ ఆఫీస్:** 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి టెంపుల్ దగ్గర, చెర్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ 680567, **ఫోన్ నం:** 0487-3520504, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)**

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జికి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | చిప్పకుర్తి కీర్తన, చిప్పకుర్తి ప్రకాష్, /MHL01090033529/ కరీంనగర్ | నాగారం గ్రామం, కమాన్‌పూర్ మండలం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ, పిన్: 505188 వద్ద విస్తీర్ణం 150 చ.గజాలు, ప్లింత్ ఏరియా 375 చ.అడుగులు కలిగిన డోర్ నం: 1-43 ఇంటి యొక్క యావత్తు. తూర్పు- అగ్గిమల్ల రాజు ఇల్లు, పడమర-రోడ్డు, దక్షిణం-చిప్పకుర్తి రాజయ్య ఇల్లు, ఉత్తరం- రోడ్డు | 16-02-2026 & రూ. 420392/- | 27-05-2026 |
| 2 | నారబోయిన మౌనిక, నారబోయిన రంజిత్, రామకృష్ణ బి, /MHL00720023742/ వరంగల్ | ఎం. టైల్స్ పైకప్పు మరియు ఖాళీ స్థలం కలిగిన ఇల్లు; GWMC ఇంటి నెం. 58-5-90 (పార్ట్ - కొత్త) (పాత G.P.H. నెం. 5-85); విస్తీర్ణం 48.00 చదరపు గజాలు లేదా 40.13 చదరపు మీటర్లు; కదిపికొండ గ్రామం, కాజీపేట మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ, పిన్: 506003 నందు నెలకొని ఉంది. తూర్పు - సారయ్య గారి ఇల్లు, పడమర - ఇంటి నెం. 58-5-90 పార్ట్ దోనర్‌చే ఎస్. జయ గారికి బహుమతిగా ఇవ్వబడింది, దక్షిణం - 30 అడుగుల రోడ్డు, ఉత్తరం - కొమరమ్మ గారి ఇల్లు. | 16-02-2026 & రూ. 397376/- | 27-05-2026 |
| 3 | పాలపాటి గోపీకృష్ణ, పాలపాటి శైలజ, కేతవరపు కృష్ణ, /NLAP0111012624/ తిరుమల టాకీస్ ఎక్స్ రోడ్ | విస్తీర్ణం: 128 చదరపు గజాలు, నిర్మాణాలు కలిగిన స్థలం, సర్వే నంబరు 204/A/2, ప్లాట్ నంబరు 08, బ్రాహ్మణపల్లి (Ag) గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా, పోలీస్ స్టేషన్ దగ్గర, ఖమ్మం, తెలంగాణ, పిన్: 507165. తూర్పు - సుంకర కిరణ్ బాబు స్థలం ప్లాట్ నం. 7, పడమర - 20 అడుగుల వెడల్పు బజారు, దక్షిణం - సామినేని కస్తూరి స్థలం ప్లాట్ నం. 5, ఉత్తరం - బండారుపల్లి లీలావతి స్థలం. | 18-02-2026 & రూ.362525/- | 27-05-2026 |

తేది: 30 మే 2026 | ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
NIWAS HOUSING FINANCE
(గతంలో నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం. 305, 3వ అంతస్తు, వింగ్ 2/ఇ, కార్పొరేట్ అవెన్యూ, అంధేరీ-ఘట్కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (తూర్పు), ముంబయి-400093

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు**

నివాస ప్రాంగణాలలో తనఖాపై దిగువ రుణగ్రహీతలకు **NHFL** వారు గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణాన్ని మంజూరు చేసినారు. రుణాల చెల్లింపు సక్రమంగా లేనందున మరియు నేషనల్ హౌసింగ్ బ్యాంక్/ఆర్‌బిఐ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాతాలను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది.
**NHFL** తన హక్కులను వినియోగించుకుని SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసింది మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీతలకు ఎదురుగా క్రింద తెలిపిన బకాయి మొత్తం తిరిగి చెల్లించమని రుణగ్రహీతలను కోరడమైనది. సదరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు వరకు రుణగ్రహీతలకు ఎదురుగా క్రింద తెలిపిన బకాయి మొత్తమును ప్లస్ తదుపరి ఛార్జీలు & వడ్డీలను చెల్లించమని ఈ ప్రచురణ ద్వారా రుణగ్రహీతలను కోరడమైనది, విఫలమైనచో **NHFL** వారు అన్ని లేదా ఏదైన చట్టబద్ధ హక్కులను వినియోగించుకొని ఆస్తులను స్వాధీనం చేసుకొను, మొత్తం ఆస్తిని విక్రయించుటకు/అమ్ముటకు మరియు వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేయు హక్కు కలిగి ఉన్నారు.
ఆస్తుల యాజమాన్యంపై థర్డ్ పార్టీ ప్రయోజనాలను కల్పించుట లేదా అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు నిరోధించబడినారు.

| క్ర. సం. | లొకేషన్/ రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం & తేదీ |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ ఎస్‌ఆర్ నగర్/ LNHYD0HL-10230036268 | ఐసాక్ న్యూటన్ కొల్లపు (రుణగ్రహీత)<br>శ్రీమతి రత్నావళి కొల్లపు (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 17-మే-2026 నాటికి రూ. 18,48,660/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మం॥, చిల్కూర్ గ్రామపంచాయతీ, చిల్కూర్ గ్రా॥ వద్ద పద్మావతి శ్రీనివాస కాలనీ వద్ద సర్వే నెంలు. 250/2/A/1/1, 250/2/A2/1, 250/2/AA1/1, 250/2/E1/1, 250/2/EE1/1, 250/2/VU1/1, 250/2/VU1/1, 250/2/VUVU/1, 250/3/A/1, 250/3/AA/1, 250/3/E/1, 250/2/A1/2, 250/2/A2/2, 250/2/A1/2, 250/2/E1/2, 250/2/EE1/2, 250/2/VU1/2, 250/2/VUVU2/2, 250/2/VUVU/2, 250/3/A/2, 250/3/AA/2, 250/3/E/2 లలో 71 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 59.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 78/భాగము గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 33-00 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 78/పి, దక్షిణం: పొరుగువారి భూమి. | | | |
| 2 | బోడుప్పల్/ LNBODLAP-12220027694 | వెంకటేశం ఆదిమూలం (రుణగ్రహీత)<br>శ్రీకాంత్ ఆదిమూలం (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 17-మే-2026 నాటికి రూ. 5,43,052/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ గ్రా॥ మరియు మం॥ వద్ద బ్లాక్ నెం. i (c), సర్వే నెం. 36/ఎలో మొత్తం ఏరియా 117.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 97.812 చ॥మీ॥లు (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ స్థలం కలుపుకొని), 460.00 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్ బిల్టప్ ఏరియా మరియు ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 2-110 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సుంకోజు వెంకటేశ్వర్లు యొక్క ప్లాటు, దక్షిణం: అమ్మకందారుల యొక్క ప్లాటు, తూర్పు: నర్సింహా యొక్క ప్లాటు, పడమర: 15 అడుగుల రోడ్డు. | | | |
| 3 | కరీంనగర్/ LNKRN0HL-03230031224 | బెంపెల్లి సత్యనారాయణ (రుణగ్రహీత)<br>బెంపెల్లి మమత (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 17-మే-2026 నాటికి రూ. 6,61,551/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి క్రింద, పాతగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వెల్గటూర్ మం॥, పాతగూడూరు గ్రా॥ వద్ద ఉన్న ఆస్తి. దీని విస్తీర్ణం ఈ క్రింది విధంగా ఉంది: ఖాళీ ఏరియా 44.03 చ॥గ॥లు, 36.82 చ॥మీ॥లు, 76.97 చ॥గ॥లు, 64.53 చ॥మీ॥లు, మొత్తం ఏరియా 121 చ॥గ॥లు, 101.17 చ॥మీ॥లు, ప్లింత్ రియా 692.75 చ॥అ॥లు, కొత్త నిర్మాణం కలిగిన ఇంటి నెం. 4-41/2 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ముక్తి రాయమల్లు యొక్క స్థలం, పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సిలివేరు నర్సమ్మ యొక్క స్థలం, దక్షిణం: ముక్తి రామ్ కుమార్ యొక్క స్థలం. | | | |
| 4 | సంగారెడ్డి/ LNSGR0HL-02240040628 | సుధాకర్ ముత్యాల (రుణగ్రహీత)<br>సునీత ముత్యాల (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 17-మే-2026 నాటికి రూ. 9,28,930/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సదాశివపేట, జెడ్‌పిపి సంగారెడ్డి వద్ద తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మం॥, పొల్కంపల్లె గ్రా॥ & జి.పి. వద్ద 187.48 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 156.75 చ॥మీ॥ల విస్తీర్ణము, 300 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఎసి షీట్లు/జింక్ షీట్లతో కప్పబడిన రూఫ్‌తో నివాస గృహము డోర్ నెం. 2-2/54 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 18' అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మల్లయ్య యొక్క ఇల్లు, తూర్పు: 15' అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 12' అడుగుల వెడల్పు రోడ్డు. | | | |
| 5 | సంగారెడ్డి/ LNSGR0HL-07240045926 | ఏటూరి సంతోష్ కుమార్ (రుణగ్రహీత)<br>ఏటూరి హరిత (సహ-రుణగ్రహీత)<br>ఏటూరి శ్రీశైలం (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 18-మే-2026 నాటికి రూ. 12,13,495/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్.ఆర్.ఓ. నర్సాపూర్ మరియు సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా అధికార పరిధి క్రింద, మెదక్ జిల్లా, నర్సాపూర్ మం॥, రుస్తుంపేట గ్రా॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణము 163.60 చ॥గ॥లు లేదా 137.42 చ॥మీ॥లుఇందు 778.50 చ॥అ॥ల బిల్టప్ ఏరియా విస్తీర్ణము, ఆర్.సి.సి. రూఫ్‌తో కవర్‌చేయబడి గృహము ఇంటి నెం. 1-15ఎ1 (పిటిఐఎన్ నెం. 320666100572 మరియు అసెస్‌మెంట్ నెం. 572) గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3'-0" సేరి, అచ్చు మియా యొక్క ఇల్లు, దక్షిణం: నాగులపల్లి నుండి నర్సాపూర్ మెయిన్ రోడ్ మరియు ఏటూరి శంకర్ యొక్క ఇల్లు, తూర్పు: జంగం ఈశ్వర్ యొక్క ఇల్లు, పడమర: 14'-0" వెడల్పు రోడ్డు మరియు ఏటూరి శంకర్ యొక్క ఇల్లు. | | | |
| 6 | కర్నూలు/ LNKUR0HL-08240046210 | మహేష్ (రుణగ్రహీత)<br>రామలక్ష్మి బి (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 18-మే-2026 నాటికి రూ. 7,32,986/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ-509132, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్ జిల్లా, మల్దకల్ మం॥, మద్దెలబండ గ్రా॥లో ఉన్న 74.6 చ॥గ॥లు లేదా 62.42 చ॥అ॥ల విస్తీర్ణములో 368 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి ఇంటి నెం. 5-30 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దారి మరియు పరమేష్ యొక్క స్థలం, పడమర: మణ్యంబాయి సవరన్న యొక్క ఇల్లు, ఉత్తరం: ఎల్కన్న యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు మరియు శ్రీమతి సుజాత యొక్క ఇల్లు. | | | |
| 7 | భువనగిరి/ LNBHGLAP-09240048079 | పుల్లూరి శంకర్ (రుణగ్రహీత)<br>పుల్లూరి వసంత (సహ-రుణగ్రహీత) | 12-మే-2026 | 18-మే-2026 & 18-మే-2026 నాటికి రూ. 7,84,069/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా యాదాద్రి భువనగిరి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా భువనగిరి క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ మరియు మం॥, కుమ్మరివాడ (నల్గొండ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్) వద్ద నివాస ఏరియా, 120.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 100.32 చ॥మీ॥లు, 576 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఎ.సి. షీట్ రూఫ్ మరియు ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 2-1-51, అసెస్‌మెంట్ నెం. 1040008349 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బి. శంకర్ యొక్క ఇల్లు, దక్షిణం: ఎ. వినోద్ యొక్క ఇల్లు, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: భువనగిరి నుండి నల్గొండ రోడ్డు. | | | |
| 8 | భువనగిరి/ LNBHGLAP-01250052050 | నర్సింహులు పొన్నాల (రుణగ్రహీత)<br>పొన్నాల జయమ్మ (సహ-రుణగ్రహీత) | 10-మే-2026 | 18-మే-2026 & 18-మే-2026 నాటికి రూ. 10,44,218/- |
| | **ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా యాదాద్రి భువనగిరి (అసెస్‌మెంట్ నెం. 89), రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కార్యాలయము భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మం॥, జంగంపల్లి గ్రా॥, రాళ్లజనగాం వద్ద 240 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 200.64 చ॥మీ॥ల విస్తీర్ణములో గల 1007 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్ ఏరియాతో ఒక హాలు, ఒక కిచెన్, ఒక పూజా రూము, రెండు బెడ్ రూములు మరియు ఖాళీ స్థలం, టాయిలెట్లతో పాటు ఇంటి నెం. 1-62 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తుమ్మల ముత్యాలు యొక్క ఇల్లు, దక్షిణం: 16' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్రభుత్వ పాఠశాల భవనము, పడమర: 19' వెడల్పు రోడ్డు. | | | |

తేదీ: 30-05-2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తెలంగాణ — నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం

### కల్తీ మద్యానికి 11మంది మృత్యువాత
### ఆందోళనకరంగా పలువురి పరిస్థితి

పుణె,మే29(సాక్ష్యం): మరోమారు కల్తీ మద్యం కాటేసింది. మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి–చించ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.


**Canara Bank** A Government of India Undertaking
ఏఆర్ఎం-II బ్రాంచ్, 2వ అంతస్తు, సర్కిల్ ఆఫీస్, స్పెన్సర్ టవర్స్, నం.86, ఎం జి రోడ్, బెంగళూరు-560001
ఇ-మెయిల్- cb6298@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతల నుండి బకాయిలను రాబట్టుకొనేందుకు **కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ II, బెంగళూరు** వారికి తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన, అధీకృత అధికారి ద్వారా **స్వాధీనం** చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. రిజర్వు ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనడం జరిగింది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ స్థిర/ చరాస్తుల వివరాలు | అమ్మకపు నోటీసు ప్రకారం మొత్తం బకాయిలు | ఆస్తి యొక్క వివరణ మరియు పూర్తి వివరాలు | వేలం తేదీ & సమయం | రిజర్వ్ ధర & ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) తేదీ & సమయం | బిడ్ పెంపుదల విలువ |
|---|---|---|---|---|---|---|
| 1. | **1. శ్రీ భాస్కర్ భోగాడి అలియాస్ శ్రీ భోగాధి భాస్కర్**<br>3-179, ఎస్1-బి179, సచివాలయ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, కెవి రంగారెడ్డి, వనస్థలిపురం, హయత్‌నగర్, తెలంగాణ-500070.<br>**2. శ్రీమతి ఆర్ జ్యోత్స్న అలియాస్ రాచూరి జ్యోత్స్న C/o బి భాస్కర్**<br>6-3-179, సచివాలయ నగర్, వనస్థలిపురం, జిల్లా: కె వి రంగారెడ్డి, హయత్‌నగర్, తెలంగాణ-500070. | **రూ. 2,60,14,678.38/-** (రూపాయలు రెండు కోట్ల అరవై లక్షల పద్నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ 28.05.2026 నుండి వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, ఇతర ఖర్చులు, మొద॥ | **షెడ్యూల్ - ఎ ప్రాపర్టీ :- ఐటెమ్ నం. 1 :-** బెంగళూరు జిల్లా, అనేకల్ తాలూకా, అత్తిబెలె హోబ్లి, బిదరగుప్పే గ్రామం వద్ద సర్వే నెం. 343/2లోని 24 గుంటలు మరియు సర్వే నెం. 338/2లోని 1 ఎకరం, మొత్తం 1 ఎకరం 24 గుంటలు, ఈ ఆస్తి అధికారిక మెమోరాండం నం. ALN:SR(A).509/2004-05, తేదీ 11.01.2005 ద్వారా వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర నివాస అవసరాల నిమిత్తం మార్చబడింది. మరియు సరిహద్దు :- **తూర్పు:** రామచంద్రప్పకు చెందిన భూమి, **పడమర:** ట్యాంక్ బండ్, **ఉత్తరం** : B M గోవిందరెడ్డి, శ్రీమతి సరస్వతమ్మ ఎస్ ఇతరులకు చెందిన భూమి , **దక్షిణం:** సర్వే నంబర్ 331లోని భూమి.<br>**ఐటెమ్ నం. 2 :-** బెంగళూరు జిల్లా, అనేకల్ తాలూకా, అత్తిబెలె హోబ్లి, బిదరగుప్పే గ్రామం వద్ద సర్వే నెం. 343/1లోని 2 ఎకరాల 37 గుంటలు ఈ ఆస్తి అధికారిక మెమోరాండం నం. ALN:(A).SR/76/12-13, తేదీ 20.07.2012 ద్వారా వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర నివాస అవసరాల నిమిత్తం మార్చబడింది. మరియు సరిహద్దు :- **తూర్పు:** రీ-సర్వే నెం. 344లోని భూమి, **పడమర:** ల్యాండ్ బేరింగ్ రీ-సర్వే నెం. 341, **ఉత్తరం** : ల్యాండ్ బేరింగ్ రీ-సర్వే నెం.343/1 మరియు రోడ్, **దక్షిణం:** ల్యాండ్ బేరింగ్ రీ-సర్వే నం. 338 & 343/2<br>**షెడ్యూల్ 'బి' ప్రాపర్టీ:** "ఆకృతి ఏఆర్‌కె" గా పిలవబడే షెడ్యూల్ 'ఎ' ఆస్తిపై నిర్మించబడనున్న విల్లా నెం.33, టైప్ 2, బ్లాక్ ఎ; 2750 చదరపు అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియా (కార్పెట్ ఏరియా 1852 చదరపు అడుగులు) మరియు దీనితో పాటు 1265 చదరపు అడుగుల యుడిఎస్, అలాగే దీనితో పాటు ఒక కార్ పార్కింగ్ స్థలం కూడా కలదు.<br>సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఆస్తి యొక్క మిగిలిన భాగం, **ఉత్తరం** : దారి, **దక్షిణం:** విల్లా నెం. 34, ఆస్తి యజమాని: శ్రీ భాస్కర్ భోగాడి | 18.06.2026 - మ॥ 01.00 నుండి మ॥ 03.00 గం॥ల వరకు (విక్రయం ముగిసే వరకు, ఒక్కోటి 5 నిమిషాల నిడివితో కూడిన అపరిమిత పొడిగింపులతో) | రిజర్వ్ ధర రూ. 259.87 లక్షలు<br>ఇఎండి: రూ. 25.99 లక్షలు<br>17.06.2026న లేదా అంతకు ముందు | మల్టిపుల్స్ ఆఫ్ రూ. 1,00,000/-<br>ఎన్‌కంబ్రెన్స్(లు): బ్యాంక్‌కు తెలియవు |

**ఇతర నిబంధనలు మరియు షరతులు :**

(ఎ). వేలం/బిడ్డింగ్ **https://baanknet.com/** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్"** ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము.
(బి). అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చు.
(సి). ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు.
(డి). రిజర్వ్ ధరలో 10% EMD మొత్తాన్ని **M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET)** పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా జమ చేయవచ్చు. అందులో చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా ఇఎండిని జమ చేయాలి.
(ఇ). ఇఎండి మొత్తాన్ని చెల్లించిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్లు కింది పత్రాలు/వివరాల కాపీని **17.06.2026న** లేదా అంతకు ముందు కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్ II బెంగళూరు వారికి నేరుగా లేదా ఇమెయిల్ ద్వారా సమర్పించవచ్చు.
i) ఇఎండిని **M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET)** పోర్టల్ యొక్క ఇ-వాలెట్ లో జమ చేయాలి లేదా అందులోని చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా ఇఎండిని RTGS/NEFT ద్వారా చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో జమ చేయాలి.
ii) పాన్ కార్డ్, ID ప్రూఫ్ మరియు చిరునామా రుజువు యొక్క ఫోటోకాపీలు. అయితే, విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో 25% బ్యాలెన్స్ మొత్తాన్ని చెల్లించే సమయంలో ఈ ఒరిజినల్ పత్రాలను బ్యాంకుకు సమర్పించాలి.
iii) బిడ్ ఫారం.
ఉద్దేశించిన బిడ్డర్లు **https://baanknet.com/** పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి మరియు వారి యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందాలి. కాబోయే బిడ్డర్ ఇ- వేలంపై ఆన్‌లైన్ శిక్షణను సర్వీస్ ప్రొవైడర్, **M/s. PSB Alliance (BAANKNET)** - ఇ- మెయిల్: **support.BAANKNET@psballiance.com** నుండి పొందవచ్చు.
విజయవంతం కాని బిడ్డర్ జమ చేసిన EMD వారికి తిరిగి చెల్లించబడుతుంది. EMD/అమ్మకంపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.
(ఎఫ్) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను **రూ. 1,00,000/-** గుణకారంలో మెరుగుపరచుకోవాలి. 'ఆన్‌లైన్' వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్ (రిజర్వ్ ధర కంటే తక్కువ కాకుండా) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ధృవీకరణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది.
(జి) విజయవంతమైన బిడ్డర్ తనని విజయవంతమైన బిడ్డర్ గా ప్రకటించిన వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఈఎండీతో సహా) డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయం ధృవీకరించబడిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించని పక్షంలో, అతను చేసిన డిపాజిట్‌ను అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా జప్తు చేసుకుంటారు మరియు ఆస్తిని వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచడం జరుగుతుంది. ఈ మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ARM II బ్రాంచ్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా జమ చేయాలి లేదా RTGS / NEFT / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ARM II బ్రాంచ్, A/c. నం. 209272434, IFSC కోడ్: CNRB0006298** క్రెడిట్ ఆఫ్ అకౌంట్‌కు జమ చేయాలి.
(హెచ్) **రూ.50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయం కోసం, విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% లేదా వర్తించే విధంగా TDS తగ్గించుకోవాలి మరియు TDS సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును బ్యాంకుకు సమర్పించాలి.**
(ఐ) రవాణా, స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి/రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన వాటికి సంబంధించిన అన్ని ఛార్జీలు. వర్తించే విధంగా విజయవంతమైన బిడ్డర్ మాత్రమే చెల్లించాలి.
(జె) ఎటువంటి కారణం చూపకుండా ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది.
(కె) ఇంటర్నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగి ఉంటే, వారు **బెంగళూరులోని కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయం లేదా బెంగళూరులోని కెనరా బ్యాంక్ ARM II** బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు, వారు సౌకర్యాల కేంద్రంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తారు.
(ఎల్) బిడ్డర్ టైటిల్, పరిధి, ప్రాంత బకాయిలు మొదలైన వాటికి సంబంధించి ఆస్తి పట్ల తగిన శ్రద్ధ మరియు భౌతిక ధృవీకరణ చేసుకోవాలి. బిడ్ సమర్పించిన తర్వాత ఎటువంటి క్లెయిమ్‌ను బ్యాంకు స్వీకరించదు.
(ఎం) అమ్మకం ధ్రువీకరించబడిన తర్వాత, అప్పటికే చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాలని బిడ్డర్ చేసే అభ్యర్థన అంగీకరించబడదు మరియు బ్యాంక్ SARFAESI చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

**మరిన్ని వివరాల కోసం అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్ 2 ని సంప్రదించండి- (9113092975, 7561062889, 8921102717, 9201460154, 9483544116, 8709675503 మరియు 080-25310181) e-mail id - cb6298@canarabank.com లేదా సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance (BAANKNET) - e-mail: support.BAANKNET@psballiance.com**

**ప్రత్యేక సూచన/జాగ్రత్త**
బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయకూడదు. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన ఏవైనా అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించి వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

తేదీ: 29.05.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బెంగళూరు — కెనరా బ్యాంక్

## నాగేశ్వర్‌పై పెట్టిన కేసులు ఎత్తేయాలి

**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డిమాండ్**

విశాఖపట్నం,మే29: ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాలని కోరుతూ. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. మీడియా స్వేచ్ఛను హరించవద్దని నినాదాలు చేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ కార్యవర్గ సభ్యులు కె.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వర్ అనేక అంశాలపై విశ్లేషణలు చేస్తూ ఉంటారని, ఇటీవల ఆయన చేసిన ఓ వ్యాఖ్యను ఆధారంగా చేసుకుని ఆయనను కొందరు వ్యక్తిత్వ హననానికి పాల్పడడం శోచనీయమన్నారు. ఆయనపై సోషల్ మీడియాలో అసభ్యకర, పోస్టులు పెట్టడం మానుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్య హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదన్నారు. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్టు ప్రకటించినప్పటికీ ఆయనపై బెదిరింపులకు దిగడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎన్.మధు, మదన్, ఈశ్వరరావు, రవిశంకర్, కె.రాజేష్, సతీష్, వరప్రసాద్, భాగ్యరాజ్, శివరామకృష్ణ, చిన్నా, సంతోష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో భారీ ఆన్‌లైన్ మోసం

**పెట్టుబడుల పేరుతో దంపతుల నుంచి 85 లక్షలు స్వాహా**

కాకినాడ,మే29: పెద్దాపురంలో భారీ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ కేటుగాడు ఒక దంపతుల నుంచి రూ. 85 లక్షలు స్వాహా చేసిన ఘటన కలకలం రేపింది. పెద్దాపురం వర్జుల వారి వీధికి చెందిన సురే వేణు దంపతులను సైబర్ కేటుగాడు లక్షల్లో మోసం చేశాడు. తాను ఆనంద్ రాఠీ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్ మేనేజర్ అని నమ్మబలికి, 3 నెలల్లో 300 శాతం లాభాలు ఇస్తామని వాట్సాప్ సందేశాలతో వల వేసాడు. ఆ కేటుగాడి మాటలు నమ్మిన వేణు, ఆయన భార్య మహాలక్ష్మి వాట్సాప్ గ్రూప్‌లో చేరారు. యూజర్ ఐడి 4673 ద్వారా విడతల వారీగా మొత్తం రూ. 85 లక్షలు డిపాజిట్ చేశారు. ర్వాత డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా అకౌంట్ బ్లాక్ అయినట్లు బాధితులు తెలిపారు. అనంతరం నిందితుడు స్పందించకపోవడంతో అనుమానం కలిగిందన్నారు. తాము మోసపోయామని గ్రహించిన సురే వేణు.. పెద్దాపురం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


## ఆర్టీసీ బలోపేతంపై బాబు దృష్టి

అమరావతి,మే29: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బలోపేతంపై సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సంస్థ సమస్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీ ఆస్తుల సద్వినియోగం, ఉద్యోగుల సంక్షేమం, ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం, బస్సుల నిర్వహణ, సదుపాయాలతోపాటు సంస్థ బలోపేతంపై ఈ సమీక్షలో చర్చించారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంపై అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతోపాటు ఆ శాఖలోని పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంపై ఇప్పటికే యూనియన్ నేతలతో అధికారులు ఒక దఫా చర్చలు నిర్వహించారు.

## సైబర్ నేరాల అడ్డుకట్టకు చర్యలు

**అధికారులతో సమీక్షలో చంద్రబాబు**

అమరావతి,మే29: సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని.. అందుకోసం సైబర్ పెట్రోలింగ్ జరగాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు పోలీసు



శాఖ కార్యచరణపై ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఏపీ సైబర్ గార్డ్' అమలులోకి తీసుకురావాలని ఆదేశించారు. పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌తో ఈ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునని చెప్పారు. సైబర్ మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్ రూంలో జీరో ఎఫ్‌ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో సైబర్ నేరానికి పాల్పడితే... తప్పించుకోలేమనే భయం క్రిమినల్స్‌లో రావాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రజలు నష్టపోకుండా సహకరించాలని బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు.

## శ్రీచైతన్యలో విద్యార్థి ఆత్మహత్య

విజయవాడ,మే29: కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని శ్రీ చైతన్య గాయత్రి వేదవ్యాస్ క్యాంపస్‌లో విద్యార్థి ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. అనంతపురం జిల్లాకు చెందిన కప్పల యశ్వంత్(18) అనే విద్యార్థి తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు క్యాంపస్‌కు చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమారుడి మృతికి కారణాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు, విద్యార్థి తల్లిదండ్రుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు దౌర్జన్యం చేశారంటూ బాధిత తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. 'పోలీసుల దౌర్జన్యం నశించాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో విద్యార్థి బంధువులను పోలీసులు ఈడ్చుకెళ్లినట్లు సమాచారం. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

- **2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సొలారైజేషన్**
- **నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు**
- **18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్**
- **సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు**
- **విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,మే29: రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్–3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ–డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్–3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు



తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశిరచుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌలిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు.

# రెండు రోజుల మహానాడు దిగ్విజయం

- **స్త్రీ శక్తి థీమ్‌కు అర్థం చెప్పేలా 33 శాతం రిజర్వేషన్లు**
- **విజయవంత చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేనా కృతజ్ఞతలు**
- **మహానాడు విజయవంతంపై మీడియాతో మంత్రి లోకేశ్**

అమరావతి,మే29: తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు 2026 విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం స్పందించారు. మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం.. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం అని మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. కార్యకర్తలే అధినేత నినాదాన్ని పార్టీ జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రెండు రోజుల మహానాడుకు ఒక్క మైటీడీపీ యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, ఓజిఆఖ, ఎ౦ఆఖ, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది మీ విజయం అని మంత్రి లోకేశ్ వెల్లడించారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో తాను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని ఆయన వివరించారు. ఈ మహానాడు ఘన విజయం టీడీపీ టీం కృషి అని స్పష్టం చేశారు. సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా



మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు.

## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

**కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక**

**అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,మే29: 'స్వచ్ఛ గోదావరి– పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను



సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

# బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్ష

- **ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం**
- **వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు**
- **బహిరంగ మార్కెట్లో ధరల స్థిరీకరణకు చర్యలు**
- **సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్**

అమరావతి,మే29: ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో



కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ౼రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్–126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్–అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె. కన్నా బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్. డిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ నియామకాల్లో అక్రమాలు

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఫిర్యాదు

హైదరాబాద్,మే29(సాక్ష్యం): మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఇటీవల చేపట్టిన ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో నిర్వహించిన ఔట్‌సోర్సింగ్ నియామకాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని తెలిపారు.రోస్టర్ రిజర్వేషన్ విధానం పాటించకుండా పత్రిక ప్రకటనలు సరైన విధంగా ఇవ్వకుండా అర్హులైన నిరుద్యోగులకు అవకాశం లేకుండా నియామకాలు చేపట్టారని ఆరోపించారు.ఇప్పటికే ఈ అంశంపై యూనివర్సిటీ వీసీ,రిజిస్ట్రార్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా అధికారులు స్పందించకపోవడంతో ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి సంఘ నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ.. గతంలో నవీన్ మిట్టల్ వైస్ ఛాన్సలర్‌గా ఉన్న సమయంలో కూడా 33 మంది డైలీ వేజ్ ఉద్యోగులను రోస్టర్ రిజర్వేషన్, పత్రిక ప్రకటనలు లేకుండా అక్రమంగా నియమించారని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన నియామకాలలో కూడా నిరుద్యోగుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి 100కు పైగా అక్రమ నియామకాలు జరిగాయని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఆ ఏజెన్సీకి యూనివర్సిటీ లేదా ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనులు ఇవ్వకుండా బ్లాక్‌లిస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రస్తుతం జరిగిన నియామకాలను పూర్తిగా రద్దు చేసి, తిరిగి పారదర్శకంగా నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి నాణ్యత కలిగిన విద్యావంతులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు పోలగొని శివ, రాజేష్, యశ్వంత్, రామ్, జితేందర్, సంజీవ, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సీట్ల భర్తీకి భారీ స్పందన

### ఫేజ్-1లోనే 18,401 సీట్లు భర్తీ

### అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య

### సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్,మే29(సాక్ష్యం): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నాన్-సీఓఈ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం డా.బి . అర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విడుదల చేశారు. సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను సామాజిక మార్పుకు ప్రధాన సాధనంగా భావిస్తూ పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఏప్రిల్ 6 నుంచి మే 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 45,357 దరఖాస్తులు అందగా, అందులో ఓఖఅ గ్రూప్‌కు 21,447, ఃతిఖఅ గ్రూప్‌కు 17,400, ఓఇఅ, అఇఅ, ఊఇఅ గ్రూపులకు కలిపి 6,510 దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.

ఞాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 19,740 సీట్లు అందుబాటులో ఉండగా, మే 15న 117 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరై 86.09 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. ఫేజ్-1 అడ్మిషన్లలోనే మొత్తం 18,401 సీట్లు భర్తీ కావడం గురుకులాలపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇంకా 1,339 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులపై నిబంధనలు కఠినం..

హైదరాబాద్,మే29(సాక్ష్యం): తెలంగాణలో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి అజాగ్రత్త వహించినా సహించేది లేదని స్పష్టం చేసింది. స్కూల్ బస్సుల నిర్వహణ, డ్రైవర్ల నియామకం, రవాణా నిబంధనలపై స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఒక అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేశారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు , జిల్లా విద్యాశాఖాధికారులు , మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని ప్రైవేట్ స్కూళ్లు రవాణా నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూడాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జీవో నంబర్ 35 ప్రకారం ప్రతి స్కూల్ యాజమాన్యం క్రింది ఐదు సూత్రాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి: అన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులకు రవాణా శాఖ జారీ చేసిన చెల్లుబాటు అయ్యే పర్మిట్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలి. ఓవర్ లోడింగ్‌కు నో: బస్సుల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి ఏ ఒక్క విద్యార్థిని కూడా అదనంగా ఎక్కించకూడదు. ఓవర్ లోడింగ్ చేయడం నిబంధనలకు విరుద్ధం. అనుభవజ్ఞులైన డ్రైవర్లు: కేవలం సరైన అర్హత, అధికారిక డ్రైవింగ్ లైసెన్స్ మరియు కనీస అనుభవం ఉన్న డ్రైవర్లను మాత్రమే స్కూల్ బస్సుల నిర్వహణకు నియమించుకోవాలి. భద్రతా ప్రమాణాలు: పాఠశాల రవాణాకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రక్షణ మరియు చట్టబద్ధమైన భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలి. రవాణా శాఖ అనుమతి: బస్సులను రోడ్డెక్కించే ముందే రవాణా శాఖ నుండి అవసరమైన అన్ని రకాల ముందస్తు అనుమతులు పొందాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ అన్‌ఫిట్ వాహనాలను నడిపినా, విద్యార్థులను పరిమితికి మించి తరలించినా, లైసెన్స్ లేని లేదా అనుభవం లేని డ్రైవర్లను నియమించినా విద్యాశాఖ అత్యంత తీవ్రంగా పరిగణించనుంది.

## చివరి గింజ వరకు

# కొనుగోలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..


దీనికోసం రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత మాది అని ఉత్తమ్ తెలిపారు. ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది..అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వం కేవలం 5 లక్షల ధాన్యమే కొనుగోలు చేస్తామని చెబుతోంది.. ఏటా తెలంగాణ నుంచి ధాన్యం కొనుగోళ్లను తగ్గిస్తూ వస్తోంది. ధాన్యం కొనుగోళ్లు పెంచాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి



20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. 'ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం పండింది.. ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు జరుగతున్నాయని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కనీస మద్దతు ధరకే అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎంఎస్ పీ ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు 16వేల కోట్ల రూపాయలు ఖర్చు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో 143 లక్షల టన్నుల ధాన్యం పండితే.. ఇప్పటివరకు 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నామన్నారు. చివరి గింజ వరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోవడం లేదు. బీజేపోళ్లు ధర్నా చేసుడు కాదు.. ఢిల్లీకి వెళ్లి వడ్లను కొనాలను కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు 16వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న చివరి గింజ వరకు ధాన్యం సేకరణ జరగుతుందన్నారు. ధాన్యం సేకరణలో 2వేల మిల్లులు పనిచేస్తున్నాయన్నారు. ధాన్యం తరలించేందుకు 13వేల వాహనాలు సిద్దంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హమాలీల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ధాన్యం కొనుగోలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

బీఆర్ ఎస్ హయాంలో ఏడాదికి 15వేల ఇస్తే కాంగ్రెస్ హయాంలో 49వేల కోట్లు ఇస్తున్నామన్నా రు మంత్రి.. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొంటే.. ఏపీలో 24 లక్షలే కొన్నరని పోల్చి చెప్పారు. ఇప్పటివరకు రూ.11వేల 50కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. రెండున్నరేళ్లలో రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వడ్లను కొన్న 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. చివరి గింజ కొనేవరకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని, ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన 10వేల 214 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది?



మొదటిపేజీ తరువాయి..

యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ లీక్ ఎలా అయ్యిందని అన్నారు. ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలను సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21 నాటి పరీక్ష నిర్వహణ కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

# సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

### వారు కూడా మనుషులే అని గుర్తించాలి

### లైంగిక వృత్తిలో ఉన్నవారికి ఆధార్ కార్డులు ఇవ్వాలి

### సుప్రీం కోర్టు స్పష్టీకరణ.. పోలీసులకు ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం):

స్వచ్ఛందంగా ప్రాస్టిట్యూషన్‌ను ఎంచుకోవడం, మానవ అక్రమ రవాణా బారినపడి సెక్స్ వర్క్‌లోకి దిగడం మధ్య స్పష్టమైన తేడా ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టపూర్వకంగా సెక్స్ వర్క్ చేసే వయోజనులను వేధించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ



చేసింది. సెక్స్ వర్కర్లకు చట్టపరంగా సమాన రక్షణ ఉండాలని పేర్కొంది. దాడుల సమయంలో వారి గుర్తింపును వెల్లడించొద్దని మీడియాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది. స్వచ్ఛందంగా సెక్స్ వర్క్‌ను ఎంచుకున్న వారికి, మానవ అక్రమ రవాణా ముఠాల బారిన పడి ఈ రొంపిలో కూరుకుపోయిన బాధితులకు మధ్య తేడాను గుర్తించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం లైంగిక వృత్తిలో తల్లి ఉందనే ఏకైక కారణంతో ఆమె నుంచి బిడ్డను బలవంతంగా వేరు చేయలేరని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలు ప్రసారం చేయడం నేరమని పేర్కొంది. నివాస ధ్రువీకరణ పత్రాలు లేకపోయినప్పటికీ సెక్స్ వర్కర్లందరికీ తక్షణమే ఆధార్ కార్డులు జారీ చేయాలని కూడా ఆదేశించింది. స్వచ్ఛందంగా ఈ మార్గాన్ని ఎంచుకున్న వారిని వదిలి, మహిళలు, మైనర్లను అక్రమ రవాణా చేసే మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది.

## తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేస్తామని చెప్పారు. జూలై మొదటి వారంలో క్లాసెస్ ప్రారంభం అవుతాయని తెలిపారు. ఫీజులు గత ఏడాది మాదిరిగానే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం, ఈసెట్ కన్వీనర్ ప్రొ.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీంతో రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ప్రవేశాలకు ఎదురుచూస్తున్న విద్యార్థుల నిరీక్షణకు తెరపడింది. మే 15న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలు, విద్యార్థుల మార్కుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. డిప్లొమా(పాలిటెక్నిక్), బీఎస్సీ(మ్యాథమెటిక్స్) పూర్తిచేసిన విద్యార్థులకు నేరుగా బీటెక్, బీఫార్మసీ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఈ పరీక్షను ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఫలితాల విడుదల నేపథ్యంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో చేరాలనుకునే విద్యార్థుల్లో సందడి నెలకొంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను, ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ, రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి స్క్రీన్‌పై ఫైనల్ ర్యాంక్‌ను చూసుకోవచ్చని ఉన్నత విద్యా మండలి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే కేటగిరీల వారీగా కౌన్సెలింగ్ తేదీలు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించనుంది. అడ్మిషన్ల ప్రక్రియ ముగిసే వరకు విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను, హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి అప్‌డేట్ల కోసం విద్యార్థులు నిరంతరం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా కోరారు.

## ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు లేవు

మొదటిపేజీ తరువాయి..

కానీ తాము చేసిన ఈ యాత్రలో 80 శాతం ధాన్యం కుప్పలు పేరుకుపోయి కనిపించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పోరాటం చేయగానే.. ప్రభుత్వం సమీక్షలు, జిల్లాల్లో కల్లాల బాట పడుతుందని ఆరోపించారు. ఇవే సమీక్షలు, పర్యటనలు మంత్రులు ముందే చేస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్‌పై కంట్రోల్ లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో దోపిడి రాజ్యం నడుస్తోందని విమర్శించారు. రైతుల వద్ద ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయలేకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదా? అని రేవంత్ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇసుక, సిమెంట్ లారీలను ముందే ఆపి ధాన్యం సేకరణ ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులే గన్నీ బ్యాగులు కొనే పరిస్థితి లేదన్నారు. లారీ, హమాలీల ఖర్చు రైతులే చెల్లిస్తున్నారని తద్వారా రైతాంగం శ్రమను ఈ విధంగా దోపిడీ చేస్తున్నారని చెప్పారు. చివరి గింజ వరకు కొనే బాధ్యత నాదని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేతకాకపోతే ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోమ్మని గత సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. ప్రస్తుతం ఎందుకు కొనుగోలు చేయడం లేదని సందేహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కగానే రేవంత్ రెడ్డి గద్దలా మారిపోయారంటూ తెలంగాణ ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు. ఓటు బ్యాంకు కోసమే రైతులను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన యూరియాను కూడా సక్రమంగా ఇవ్వకుండా.. యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వయసు మీరి, బుద్ధి మందగించిందని.. అందుకే బీజేపీని విమర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పదవుల కోసం, సూట్ కేసులు మోయడానికి కాంగ్రెస్ నేతలు ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల చర్చకు వస్తారా? అంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ యాత్ర చేస్తే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుందంటూ సందేహం వ్యక్తం చేశారు. వాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పెట్రోల్, డీజల్‌పై అవగాహన లేదని ఎద్దేవా చేశారు. పెట్రోల్, డీజల్‌పై 30 శాతం వ్యాట్ ఎందుకు తగ్గించడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతు వడదెబ్బతో చనిపోతే మంత్రులు వెళ్లి పరామర్శించారా?.. ఎక్స్‌గ్రేషియా ప్రకటించారా? అని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. సన్ ఫ్లవర్, శనగలు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తుమ్మల చెబుతున్నారని.. అందుకు సంబంధించిన కౌంటర్ ఎక్కడ పెట్టారో చూపించాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.

## దోషులను వదలం

మొదటిపేజీ తరువాయి..

ఓ నేషనల్ మీడియా టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నీట్ యూజీ పేపర్ లీక్ అయిందని అంగీకరిస్తున్నాను. ఎన్‌టీఏ విఫలమైంది. ఈ విషయాన్ని నేను ఒప్పుకుంటున్నానని పేర్కొన్నారు. వైద్య ప్రవేశ పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తున్న విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికి మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. పేపర్ లీకేజీలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎస్ఈ మూల్యాంకన వ్యవస్థలో ఓఎస్ఎంకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. వాటిని ప్రస్తుతం ఐఐటీ నిపుణుల సహాయంతో పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీబీఎస్ఈ ఉపయోగించే పేమెంట్ గేట్‌వే విదేశీ హ్యాకర్ల నుంచి జరిగిన సైబర్‌దాడికి గురైందని హాట్ కామెంట్స్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, వ్యవస్థను బలోపేతం చేయడంలో సీబీఐ సైబర్ బృందం సీబీఎస్ఈకి సహకరిస్తోందని తెలిపారు.11 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే తమ జవాబు పత్రాల కాపీలను పొందగా.. నాలుగు లక్షలకు పైగా అభ్యర్థులు పునఃమూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని.. ప్రక్రియను మెరుగుపరచడానికి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

# ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలి

– దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం





**కాప్రా,ఏప్రిల్ 29:**
ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వంపుగూడ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాప్రా సర్కిల్ డిసి డిసి శ్రీహరి ఏంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను మరింత వేగవంతం చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండానిర్వహించాలని సిబ్బందితో పాటు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సాయిబాబా నగర్ ప్రజలకు దోమల నివారణపై విస్తృతంగా అవగాహనకల్పించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుండి లార్వాదశ వరకు దోమగా ఎలా మారుతుందో మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ సహాయంతో వివరించారు. ఏంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలనుగుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు సూచనలు అందించారు.ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు,డ్రమ్ములు, కూలర్లు,పాత టైర్లు,పూల కుండీలు, కొబ్బరి బొండాలు వంటి వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. అలాగే కాలనీలు,బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమసంఘాలు, మహిళా సంఘాలు, మున్సిపల్ అధికారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, ఎంటమాలజి ఏఈ డి.రమేష్ లు మాట్లాడుతూ దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని,దోమల రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకో వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్,ఏంటమాలజీ,సిబ్బంది పాల్గొన్నారు.

# టాస్క్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులు



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్– భూపాలపల్లి, మే 29** టాస్క్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ఇటువంటి కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని మంచి అవకాశాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత

## ఎల్‌వోసీ ద్వారా 150000 రూ ఆర్థికసాయం అందించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**(సాక్ష్యం) న్యూస్‌జయశంకర్ – భూపాలపల్లి, మే 29 :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు జవహర్ నగర్ కాలనీకి చెందిన మల్లెల మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఇప్పటికే రూ. 1,50,000 విలువైన ఎల్‌వోసీ మంజూరు చేయించగా, ఎల్‌వోసీ ద్వారా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. మల్లెల మల్లారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరమైన వైద్య సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 29 :** రైతు సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పర్యటన భూపాలపల్లి జిల్లా గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మిల్లులో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం, రోజుకు ఎంత మేర వడ్లు స్వీకరిస్తున్నారనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్ల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ వడ్ల కొనుగోలు, ఎగుమతులపై నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.

## నిస్సహాయులకు అండగా నిలవడమే మా ధ్యేయం

– ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, మే 29(సాక్ష్యం):**
నిరు పేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే మా నిరంతర ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య శ్రీనివాస్ భార్య భూక్య సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, పార్టీ ముఖ్య నాయకులు బాలాజీ, యకూబ్, నరసింహ, గిరి, దుగ్గా, మాంజి, రమేష్, సుమన్, యూత్ నాయకులు, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను వంచించడమే ప్రజాపాలన నా?

– ధాన్యం కేంద్రాలను పరిశీలించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహారావు





**ఏటూరునాగారం, మే 29, (సాక్ష్యం) :**
రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ, క్షేత్రస్థాయిలో అన్నదాతలను వంచించడమే ప్రస్తుత ప్రభుత్వ "ప్రజా పాలన" నా? అని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏటూరునాగారంలోని వరి ధాన్యం ఐకేపీ, జీసీసీ కొనుగోలు కేంద్రాలను శుక్రవరం ఆయన సందర్శించారు. గత 40 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిరీక్షిస్తున్న రైతుల ఇబ్బందులను, వారి ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికార యంత్రాంగం వైఖరి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క మాటలకే పరిమితం చేతల్లో శూన్యం, అధికారంలో ఉండి ఏవేవో పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారే తప్ప, ఇక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ ప్రాంత పర్యటనకు వచ్చిన మంత్రి కొనుగోలు కేంద్రాల వద్దణ రైతుల పరిస్థితిని కళ్లారా చూసే తీరిక లేదా అని ప్రశ్నించారు. వచ్చి చూడకుండానే వెళ్ళిపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులకు పైగా ధాన్యం నిల్వలు పేరుకు పోయి, అకాల వర్షాలకు తడిసి వడ్లన్నీ నల్లబడిపోతున్నాయని, ముక్కిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంట కళ్ల ముందే పాడవుతుంటే, ఈ వడ్లను కొనే నాథుడే లేడా అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రజా పాలన పేరిట రైతులను అగచాట్ల పాలు చేయడం సరికాదని, తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, పాలకులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తూకాలు వేసి మిల్లులకు తరలించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉప సర్పంచ్ పర్వతాలు ఎల్లయ్య వార్డు మెంబర్లు కొండాయి చిన్ని రాజులతోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రదీప్ రావు, ఎండి వలి బాబా, తాటి కృష్ణ, ఈసం రామ్మూర్తి, కునూరు అశోక్, తుమ్మ మల్లారెడ్డి, కక్ర రవీందర్, గడదా సునీల్ కుమార్ గడవెల్లి నరసయ్య నాగసాగర్ లు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలో ఘోర అగ్నిప్రమాదం

వారికోయ్యాల నిప్పు రూ. 20 లక్షల మేర నష్టం



**వర్ధన్నపేట, మే29(సాక్ష్యం):**
మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గుర్తు తెలియని వ్యక్తులు చేసిన నిర్వాకానికి ఓ రైతుకు చెందిన ఆయిల్ ఫామ్ తోట పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో సదరు రైతుకు సుమారు 20 లక్షల రూపాయల మేర భారీ నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి ఇల్లంద గ్రామానికి చెందిన తల్లక్కపెల్లి లోకేష్ అనే రైతుకు చెందిన సుమారు 8 ఎకరాల ఆయిల్ ఫామ్. తోట పక్కన ఉన్న పొలంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలను తగులబెట్టారు. ఆ మంటలు కాస్తా పక్కనే ఉన్న లోకేష్ ఆయిల్ ఫామ్ తోటలోకి వేగంగా వ్యాపించాయి. ఎండ తీవ్రత తోడు కావడంతో మంటలు క్షణాల్లో తోట అంతటా విస్తరించాయి.

**భారీగా ఆస్తి నష్టం**

ఈ ప్రమాదంలో గత మూడేళ్లుగా ఎంతో శ్రమించి, ప్రాణప్రదంగా పెంచుకుంటున్న సుమారు 400కు పైగా ఆయిల్ ఫామ్ మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. మొక్కలతో పాటు తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ పైపులు, వాల్వ్ సిస్టమ్ పూర్తిగా కాలి ముద్దయ్యాయి. మూడేళ్ల కష్టం, పెట్టుబడి అంతా బూడిద పాలు కావడంతో రైతు లోకేష్ కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, తమకు తగిన న్యాయం చేయాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.



# పిడుగుపాటుకు పాడి గేదే మృతి

– ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తుల విన్నపం

**డిండి. సాక్షం న్యూస్ :**
గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మండల పరిధిలోని గోనకల్ గ్రామంలో పడిన పిడుగుపాటుకు గ్రామానికి చెందిన వరికుప్పల లక్ష్మయ్య అనే రైతు పాడి గేద గేదె వాడి గేదె మరణించింది. బాధితుడు మరియు గ్రామ సర్పంచ్ కసిరెడ్డి రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గ్రామ శివారులో తమ వ్యవసాయ పొలం వద్ద ఉన్న వేప చెట్టుకు గేదెను కట్టివేయగా పిడుగుపాటుకు గురై మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చూడి గేదె, దాదాపుగా 1,50,000 విలువ కలదని తెలిపారు. రేపో మాపో ఈని ఆ దాయశీ వస్తుంది అనుకుంటే ! ఉన్న ఆధారం, గేదె రెండు పోయాయనీ ఆవేదన వెక్తం చేశారు. నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని , గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ కోరారు. మండలంలో 20 సెంటిమిటర్ల వర్ష పాతం నమోదయినట్లు వ్య వసాయ క్షేత్రాధికారి రామ లింగేశ్వర్ తెలిపారు.

# ఫ్రెండ్స్ యూత్ సేవా స్ఫూర్తి

– అత్యవసర వేళ రక్తదానం చేసి ప్రాణానికి భరోసా కల్పించిన యువకులు




**కోదాడ మే 29, (సాక్ష్యం)**
కోదాడ పట్టణంలో మానవత్వాన్ని చాటుతూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో యువకులు ఉచిత రక్తదానం చేసి సేవా భావాన్ని మరోసారి నిరూపించారు. అత్యవసర పరిస్థితిలో ఓ పేషెంట్‌కు రక్తం అవసరం కావడంతో సమాచారం అందుకున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వెంటనే స్పందించి రక్తదానం చేశారు. రక్తం కోసం బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న సమయంలో యువకులు ముందుకొచ్చి సహాయం చేయడంతో వారికి పెద్ద ఊరట లభించింది. "రక్తదానం మహాదానం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ యువత సమాజానికి ఆదర్శంగా నిలిచారని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దగడు నాగి, పవన్, సన్నీ లను స్థానికులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అవసరమైన సమయంలో స్పందించి ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన యువకుల సేవా తత్వం అభినందనీయమని కొనియాడారు.ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. యువత అందరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన

**హనుమకొండ 29 మే (సాక్ష్యం)**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ (ఈజీఎస్) పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ ఎంతమంది కూలీలు హాజరవుతున్నారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో ఉన్న కూలీలతో నేరుగా మాట్లాడి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా, మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారా, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తున్నారా అనే అంశాలపై కూలీలతో చర్చించారు. పనుల నిర్వహణ సమయంలో ఫోటోలు తీసే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఉపాధి హామీ పనులకు 480 మంది కూలీలు హాజరుకావడం, కూలీల కోసం తాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు వేగంగా, సమర్థవంతంగా కొనసాగుతున్నందుకు డీఆర్‌డీఓ మేన్ శ్రీను, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.



## చిన్నారి చికిత్సకు 5వేల ఆర్థికసహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, మే 29(సాక్ష్యం)**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి సూరయ్య కూతురు సుస్మిత కు ఇటీవల జన్మించిన చిన్న పాప అనారోగ్యంతో హన్మకొండ అమృత పిల్లల ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది. సమాచారం అందుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున ఆ కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం చేయగా ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి ఈ సందర్భంగా బాధితులకు ఎంతో భరోసా కల్పించి నట్లయినట్లు వారు తెలిపారు.

## వడ దెబ్బతో ఏడునుతుల వాసి మృతి

మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించిన స్థానికులు



**రాయపర్తి, మే29(సాక్ష్యం):**
హైదరాబాద్ నుంచి కూతురి ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చిన ఓ వ్యక్తి వాంతులు విరోచనాలతో శుక్రవారం మృతి చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామానికి చెందిన ఎండి యాకుబ్ (66) హైదరాబాద్ లో ఉన్న చిన్న కుమారుని వద్దకు వెళ్లి రెండు రోజుల క్రితం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి కూతురు ఇమాంబి ఇంటికి వచ్చాడు. ఎండ వేడికి వాంతులు, విరోచనాలు మొదలై తీవ్రమైన అస్వస్థతకు గురై సోమ్మసిల్లి పడిపోయాడు ఆసుపత్రి కి చికిత్స కోసం తరలించే సమయం లో యాకుబ్ శుక్రవారం మృతి చెందాడు. మృతదేహాన్ని స్థానికులు యాకుబ్ స్వగ్రామం అయినా ఏడునుతులకు తరలించారు. మృతునికి ఏడాది క్రితం భార్య వహిదున్నిసా గుండె పోటుతో మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన యాకుబ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బస్టాండులో మౌలిక సదుపాయాలు కల్పించాలి: సిపిఎం



**పాలకుర్తి మే29(సాక్ష్యం):** పాలకుర్తి బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వారు సందర్శించి పలు సమస్యలు ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు పాలకుర్తి బస్టాండ్ ఉ ందని వారు తెలిపారు. బస్టాండ్ లో కనీస సౌకర్యాము అయిన మంచినీరు సౌకర్యం లేదని అన్నారు. బస్సులు నిలుపు స్థలము ఆవరణ లో రోడ్లు గుంతల మయంగా మారిందన్నారు. వర్షాకాలంలో బస్సులు రాకపోకల సందర్భంలో బురద చెల్లి ప్రయాణికులపై పడుతుందని వారు అన్నారు. ఎండాకాలంలో బస్ స్టేషన్ లోకి బస్సులు వస్తుంటే బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులపై దుమ్ము ధూళి కండ్ల లో పడుతుండడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు తెలిపారు. పాలకుర్తి బస్టాండ్ నుండి తొర్రూరు, కొడకండ్ల, తిరుమలగిరి, హనుమకొండ, మండ్రాయి వరంగల్, దేవరుప్పుల వెళ్ళే ప్రయాణికులు బస్టాండ్ లో ఆగినప్పుడు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు పాలకుర్తి నుండి తిరుమలగిరి - ముండ్రాయి, పాలకుర్తి - కొడకండ్ల, పాలకుర్తి - తొర్రూర్ రూట్లలో అదనపు బస్సు ట్రిప్పులు పెంచి నడపాలని వారు అన్నారు. బస్టాండ్ చుట్టూ ప్రహరి గోడ నిర్మించి బస్టాండును పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి పట్టణములోని రోడ్డు గత కొంత కాలం క్రితం విస్తరణలో రోడ్డు పైకి అయినది. చాలా ఏళ్ల క్రితం బస్టాండ్ నిర్మాణం చేయడం వల్ల బస్టాండు లోపలికి వెళ్లే రోడ్డు బయటికి బస్సులు వచ్చే రోడ్డు కూడా క్రిందికి అయినావి. దీనివల్ల బస్సులు లోని వెళ్ళుటకు బయటికి వచ్చిన కూడా డ్రైనేజీ కి వేసిన సిసి బెడ్డు డివైడర్ గా ఉండి రాకపోకలకు ఇబ్బంది అవుతున్నది. కాబట్టి బస్టాండు లోపల ఉన్న రోడ్లను పైకి లేపి సీసీతో మరమ్మతు చేయాలి. సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ ను ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, బచ్చు శ్రీలత, గడ్డి సమ్మయ్య, నక్క రమేష్, యాదనాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

– ఎనిమిది మందిని కోర్టుకు తరలించిన మంగపేట పోలీసులు



**మంగపేట, మే 29, (సాక్ష్యం) :** మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గంపొనిగూడెం, కమలాపురం బోరనర్సాపూర్ గ్రామంలో జరిగిన పలు చోరీ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన మంగపేట పోలీసులు. పట్టుకున్న దొంగలను ఏటూరునాగారం సీఐ చాంబర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. శు క్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో నిందితుల వివరాలను సీఐ అనుముల శ్రీనివాసు వెల్లడించారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితులు గతంలో కూడా పలు దొంగతనం కేసులు నమోదై ఉండగా, పలుమార్లు జైలుకు వెళ్లివచ్చినట్లు విచారణలో తెలిసిందన్నారు. నిందితులు మంగపేట, కొత్తగూడెం, నిజామాబాద్ ప్రాంతాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వేసవి కాలంలో ఇంటి చోరీలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండడంతో ప్రజలు రాత్రి సమయంలో బయట నిద్రించే సందర్భాల్లో బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలని, ఇంటికి తాళాలు వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. పట్టుబడిన నిందితుల వివరాలిలా ఉ న్నాయి. నిమ్మల వినయ్ కమలాపురం వాసి, పరమాత్ముల శివ, బోయ పరశురాం, రాయరాకుల సారయ్య, నిమ్మల కుమార్, బూక్య ప్రవీణ్, మహ్మద్ బిజిగిరి ఏటూరునాగారం మడలం చిన్నబోయినపల్లి వాసీ, బండి తరుణ్ కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లి వాసీగా వెల్లడించారు. వీరి వద్ద నుండి తులం న్నర బంగారం,40 తులాల వెండి వస్తువులు, మూడు బైక్ లు, పది వేల నగదు, 30 కేజీల కపర్ వైరు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు తరలించారు. కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్, ఏటూరునాగారం ఏఎస్పి మనన్ భట్ ఐపీఎస్, సీఐ అనుముల శ్రీనివాసులు ఎస్సై టీవీఆర్ సూరి, నా× ఎల్ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు మోహన్, రమేష్, ప్రసాద్, నరేష్, మోహన్ లను అభినందించారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి

– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





**హనుమకొండ 29 మే (సాక్ష్యం)** చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, సాధరణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణీతో వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. నెల నేర సమీక్షా సమావేశంలో భాగం కిట్స్ కళాశాలలో శు క్రవారం వరంగల్ పోలీస్ కమషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజర్ కావాలని. ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనిఖీ చేయాల్సి వుంటుందనీ. ఇదే సందర్భంగా వారి స్థితిగతులపై కుడా ఆరా తీయాలని, తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని. నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మూయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని, ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని. రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ వుండే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని. పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో వుందాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో పెట్రోలింగ్ వాహనాల పనితీరును అధికారులు సమీక్షా జరపాలని, మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను
# అరెస్టు చేస్తామనడం రాజ్యాంగ విరుద్ధం

**మిర్యాలగూడ డివిజన్ మే 29 (సాక్ష్యం న్యూస్)** ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్టు చేస్తా మని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటన చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 19వ ఏ ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛను కల్పించిందని దీన్ని హరించటం సరికాదన్నారు. ఆయన మాటల్లో కులం ప్రాంతం ప్రస్తావన లేకుండా కులచిచ్చు పెట్టాడనికి ప్రయత్నించారని ఆరోపించడం అర్థరహితమన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటల్లో కులం ప్రాంతం ప్రస్తావన తెచ్చారని దానికి ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. నాగేశ్వర్ ఆంధ్ర ప్రదేశ్ గురించే కాక ప్రపంచంలోని అనేక దేశాలు ప్రాంతాల గురించి మాట్లాడి పరిస్థితులను చక్కబెట్టే ప్రయత్నం చేస్తారని వారు తెలిపారు. ఆదాయం వచ్చే రైల్వే లైన్ తీసేసి విశాఖపట్నం రైల్వే జోన్ ఇస్తే పామర్రు లో ఓఎన్జిసి విలువైన ఆయిల్ నిక్షేపాలను కనుగొంటే, దుర్మార్గ చరిత్ర కలిగిన వేదాంతం కు అప్పగిస్తే ఏపీలో ఏ ఒక్క పార్టీ అడగకపోగా తప్పుపట్టారని వారు తెలిపారు. వ్యక్తిగతంగా ఆయన దూషించటం అరెస్టు చేస్తాననడం సరైన కాదని ఇలాంటి చౌక వారు విమర్శలతో ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయెద్దని సూచించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




# ఆండాళ్ అమ్మవారి ఊశీజల్ సేవ



**యాదగిరి కొండ సాక్షి న్యూస్..** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊశీజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో 45,00,182/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.



# బాధిత కుటుంబానికి దాతృత్వం

– 25 కిలోల బియ్యం అందించిన రాపాక ప్రశాంత్



**రాయపర్తి, మే 29(సాక్ష్యం):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల వెంకటరమణ కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మ చారి కుమారుడైన రాపాక ప్రశాంత్ తన స్నేహితులతో కలిసి వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మా నుంచి దూరమైనా వెంకటరమణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 25కిలోల బియ్యం అందించి దాతృత్వం చాటుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# దోరకుంటలో అంగన్వాడీలపై సమావేశం



**కోదాడ మే 29, (సాక్ష్యం)** దోరకుంట గ్రామంలో నెమలిపురి ఆర్.ఆర్ సెంటర్ నందు సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన శుక్రవారం అంగన్వాడి స్కూల్లో పిల్లల భాగస్వామ్యం అభివృద్ధిలో తండ్రి పాత్ర, పిల్లల పెరుగుదల పోషణ స్థితి గురించి పిల్లల కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగమణి ,కృష్ణవేణి ,ఆదిలక్ష్మి పిల్లల యొక్క తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా
# ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఆరూరి సాంబయ్య



**హనుమకొండ 29 మే (సాక్ష్యం)** హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా కాజీపేటకు చెందిన ఆరూరి సాంబయ్యను నియమించారు. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర దళిత విభాగ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ స్థాయి దళిత విభాగ నాయకులు ఆరూరి సాంబయ్యను ఢిల్లీకి తీసుకెళ్లగా, జాతీయ దళిత విభాగ అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆరూరి సాంబయ్య మాట్లాడుతూ, దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఈ నియామకం జరగడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తనకు ఈ పదవి రావడానిక సహకరించిన రాష్ట్ర దళిత విభాగ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసీసీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భత్తిని శ్రీనివాస్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పిల్లల భాగస్వామ్యం అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర

సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ



**కోదాడ, మే 29 (సాక్ష్యం)** మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్ర స్థాయిలో పిల్లల భాగస్వామ్యం అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పోతురాజు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ తల్లుల సహాయక బృందాలు, గర్భిణీ స్త్రీలు, 2 సంవత్సరాల లోపు పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించి ఆ కుటుంబాల నుండి భర్తలను, తాతామామ్మలను ఆహ్వానించి వారికి అవగాహన కల్పించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు వారికి ధన్యవాదాలు తెలిపారు. పోషణ, ఆరోగ్యం, వాష్, భద్రత, రక్షణ, బాధ్యతాయుతమైన పెంపకంపై దృష్టి సాధించాలని అన్నారు. పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తల్లులు, తండ్రులు, సంరక్షకులతో ఆటల సెషన్‌లు నిర్వహించండం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మద్దెల మరియమ్మ, తల్లుల సూపర్వైజర్ డి రమణ, అంగన్వాడి టీచర్ సుహాసిని, వెంకటరమణ, పాపమ్మ ఆశాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతు

– ఎన్డిఆర్ఎఫ్ బృందంతో తనిఖీ





**మిర్యాలగూడ డివిజన్ మే 29 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని యాద్గార్పల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తప్పిపోయిన కేసు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయబడినది ఫిర్యాదుదారు నూకల లక్ష్మయ్య, తండ్రి పేరు ముత్తయ్య, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయం, నివాసం యాద్గార్పల్లి గ్రామం. తప్పిపోయిన వ్యక్తి నూకల శంకర్, తండ్రి పేరు లక్ష్మయ్య, వయస్సు సుమారు 38 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి మత్స్యకారుడు. సంక్షిప్త వివరణ ప్రకారం తప్పిపోయిన వ్యక్తి తనకు పొరుగువారైన మరో ముగ్గురు మత్స్యకారులతో కలిసి తేదీ 28 రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో యాద్గార్పల్లి చెరువులో చేపల వలలు వేయుటకు వెళ్లినాడు. ఈ క్రమంలో బలమైన గాలుల ప్రభావంతో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి మునిగిపోయినాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఎన్డిఆర్ఎఫ్ బృందంతో రంగంలోకి దిగి వెతుకుతున్నామని ఇప్పటివరకు అతని మృతదేహం లభించలేదని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.



## సన్మానం పొందనున్న ఉద్యమకారుల వివరాల నమోదు కార్యక్రమం



మిర్యాలగూడ డివిజన్ మే 29 (సాక్ష్యం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన జూన్ 2న సన్మానం పొందనున్న ఉద్యమకారుల వివరాల నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం మిర్యాలగూడలోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యమకారుల ఫోరం నేతలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు ప్రారంభించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క ఉద్యమకారుడిని గౌరవించి సన్మానించలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించనున్న ప్రస్తుత తరుణంలో నికర్సైన ఉద్యమకారులను గుర్తించి సన్మానించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్హులైన ఉద్యమకారులు ఉద్యమంలో పాల్గొన్న ఆధారాలు ఉంటే చూపి మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఆయా ఉద్యమకారులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులచే సన్మానించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవి,మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, సర్పంచ్ బెజ్జం సాయి, గిరిజన సమైక్య నల్గొండ జిల్లా కార్యదర్శి దీరవత్ లింగా నాయక్,బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతికుమార్ నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, బాలు నాయక్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు



మాడుగులపల్లి మే 29 సాక్ష్యం : మండల కేంద్రంలోని మీసేవ ఆధార్ కేంద్రాన్ని నల్లగొండ జిల్లా ఈడిఎం (ఎలక్ట్రానిక్ డిస్ట్రిక్ట్ మేనేజర్) చల్లా దుర్గారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సేవలు,వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులు స్టేషనరీని ఆయన స్వయంగా నిశితంగా పరిశీలించారు.ప్రజలతో ముఖాముఖి తనిఖీలో భాగంగా మీసేవ సర్వీసుల కోసం వచ్చిన మండల ప్రజలతో చల్లా దుర్గారావు నేరుగా మాట్లాడారు కేంద్రంలో సేవలు సకాలంలో అందుతున్నాయా? నిర్వాహకుల తీరు ఎలా ఉంది? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లా దుర్గారావు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రజలు అప్లికేషన్ చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు పత్రాలను (హార్డ్ కాపీలను) మళ్లీ ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు దరఖాస్తు ప్రక్రియ పూర్తి కాగానే ఆన్‌లైన్ లోనే నేరుగా అప్లికేషన్ అప్‌లోడ్ అయిపోతుందని, కాబట్టి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని వివరించారు. కేంద్రానికి వచ్చే మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా సేవలు అందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని,అధిక రుసుములు వసూలు చేయకూడదని మీసేవ యాజమాన్యానికి చల్లా దుర్గారావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిస్టిక్ మేనేజర్ శివ,మీసేవ కేంద్ర నిర్వాహకులు,సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్ర పూజలు

### – గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. శుక్రవారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. కలశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు ఫల జలములు, శుద్ధ జలంతో శ్రీ స్వామి, అమ్మవార్లను అభిషేకించారు. అంత ముందు స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు ,స్థానికులు ఉదయాన్నే స్వామివారి గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో భవాని శంకర్, ఆలయ ప్రధాన ఆచార్యులు, వేద పండితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి వేడుకలు యధావిధిగా నిర్వహించారు.



## దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్... యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న సేవలు, పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రస్తుతం ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారు ఏఏ వయస్సు వారు పిల్లలు ఉన్నారని వివరాలు తెలుసుకున్నారు. అలాగే పిల్లల సంరక్షణ, శిక్షణ కోసం ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నానీ అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు అందిస్తున్న విద్య, పునరావాస సేవలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కేంద్రానికి నిర్మిస్తున్న నూతన భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా కేంద్రానికి అవసరమైన సదుపాయాలు ఏమున్నాయో వివరాలు అడిగి తెలుసుకొని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో కేంద్రం నుండి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రోత్సహించారు. దివ్యాంగ పిల్లలకు విద్యతో పాటు ఆత్మవిశ్వాసం కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పదవీ విరమణ





సికింద్రాబాద్, మే 29 (సాక్ష్యం): దక్షిణ మధ్య రైల్వేలో నాలుగు దశాబ్దాలపాటు విశిష్ట సేవలందించిన ప్రజా సంబంధాల శాఖ చీఫ్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీనివాసులు పదవీ విరమణ చేశారు. రైల్వేలో తన సుదీర్ఘ సేవా కాలంలో ఆయన వైద్య శాఖ, విజిలెన్స్ శాఖ, ప్రజా సంబంధాల శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. చీఫ్ ఫార్మసిస్ట్‌గా, ముఖ్య విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన ఆయన, అనంతరం ప్రజా సంబంధాల శాఖలో చీఫ్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్‌గా పదేళ్లపాటు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. విధి నిర్వహణలో అంకితభావం, చిత్తశుద్ధి, నిబద్ధతకు శ్రీనివాసులు గుర్తింపు పొందారు. మీడియాతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, దక్షిణ మధ్య రైల్వేకు సానుకూల ప్రతిఛాయిని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. రైల్వే సేవల్లో ఆయన అందించిన విశిష్ట సేవలను సహోద్యోగులు, అధికారులు అభినందిస్తూ ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావు



కోదాడ మే 29, (సాక్ష్యం) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన ఆవుల రామారావుకు ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఫోరం అండగా ఉంటుందన్నారు. ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారికి మద్దతుగా నిలుస్తూ, ఉద్యమకారులందరినీ ఐక్యం చేసి వారి శ్రేయస్సు కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, తుపాకుల. భాస్కర్,నియోజకవర్గం నాయకులుఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి. శ్రీనివాస్,మునగాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పోలంపల్లి. వెంకటేశ్వర్లు, కోదాడ మండల అధ్యక్షులు కొల్లూరి. వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్,రాష్ట్ర నాయకులు అజాహార్,కొత్త. శ్రీనివాస్,కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని,తమలపాకుల. సైదులు పాస్టర్. దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా కాకుండా టిడిపి ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారు

### బీఆర్ఎస్ నేత కూరెల్లి నాగరాజు గౌడ్



సికింద్రాబాద్,మే 29 (సాక్ష్యం): అమీర్‌పేట్ మైత్రివనం చౌరస్తాలో గురువారం రాత్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి."ఇందిరమ్మ ఎంత ముఖ్యమో, ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యుడు" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడంపై బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవహరించిన టిడిపి చరిత్రను విస్మరించి, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్టీఆర్ వారసత్వాన్ని ఉపయోగించుకోవడం సరికాదని విమర్శించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పక్కనపెట్టి ఆంధ్ర రాజకీయ వారసత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన అసలు సిద్ధాంతాలకు దూరమవుతోందని ఆరోపించారు. "తెలుగు జాతి" పేరుతో పాత రాజకీయ సమీకరణాలను తిరిగి తీసుకురావాలని సీఎం ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి గతంలో టిడిపిలో కీలక నాయకుడిగా పనిచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, "కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా కాకుండా టిడిపి ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారు" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ స్వలాభం కోసమే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారని, తెలంగాణ భావజాలానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కూరెల్లి నాగరాజు గౌడ్ ఆరోపించారు.

## గుండెపోటుతో కుప్పకూలిన మహిళకు సీపీఆర్

### ప్రాణాలు నిలబెట్టేందుకు ట్రాఫిక్ పోలీసుల యత్నం

### సహాయం చేసిన పౌరులకు గుడ్ సమారిటన్ అవార్డు సిఫారసు





హైదరాబాద్, మే 29 (సాక్ష్యం): పంజాగుట్టలో రోడ్డు దాటుతున్న మహిళ గుండెపోటుతో అకస్మాత్తుగా కుప్పకూలడంతో ట్రాఫిక్ పోలీసులు, స్థానిక యువకులు వెంటనే స్పందించి సీపీఆర్ నిర్వహించి ఆసుపత్రికి తరలించిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. పొట్ల లావణ్య (45), ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట నివాసి. భారత్ పెట్రోల్ పంప్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి స్పృహ తప్పిపోయారు. ఘటనను గమనించిన స్వామి గంగాధర్, ఎం.డి ఆసిఫ్ వెంటనే మహిళకు సహాయం అందించారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పాయింట్ డ్యూటీలో ఉన్న పీసీ 3795 భరత్, పీసీ 2519 మన్మదరావు, హెచ్‌జీ 8155 మునీందర్, క్రేన్ డ్రైవర్ సోహైల్, క్రేన్ హెల్పర్ సచిన్ సంఘటన స్థలానికి చేరుకుని మహిళను సమీపంలోని భారత్ పెట్రోల్ పంప్ వద్దకు తరలించి సీపీఆర్ నిర్వహించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ త్రిముల్‌ఘెర్రీ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు సంఘటనను గమనించి వెంటనే స్పందించారు. ఏసీపీ పైలట్ హెచ్‌జీ 9040 జి. శివ ప్రసాద్, డ్రైవర్ హెచ్‌జీ 4542 పి. మహేష్‌తో కలిసి స్వయంగా సీపీఆర్ నిర్వహించారు. అనంతరం గోల్డెన్ అవర్‌లోనే ఆమెను తమ వాహనంలో కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు. అయితే సమయానికి స్పందించి అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ మహిళ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అత్యవసర సమయంలో మానవత్వంతో స్పందించి సహాయం అందించిన స్వామి గంగాధర్, ఎం.డి ఆసిఫ్‌లను గుడ్ సమారిటన్ అవార్డుకు సిఫారసు చేయనున్నట్లు ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు.

## దాతరపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

### – ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్... యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలోని గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై నిర్మించనున్న కల్వర్టు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ కల్వర్టు నిర్మాణంతో రాకపోకలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షాకాలంలో గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కల్వర్టు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతర్ పల్లి సర్పంచ్ భాస్కర్ సరిత, పెద్ద వెంకట్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాచారం ఇందిరానగర్‌లో సిమెంట్ రోడ్డు పనుల పర్యవేక్షణ

### – బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్

ఉప్పల్, మే 29 (సాక్ష్యం): ఉప్పల్ నియోజకవర్గంలోని ఇందిరానగర్ రోడ్ నెంబర్-1లో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. జరుగుతున్న పనులను స్థానిక బస్తీవాసులతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిజెన్ మాట్లాడుతూ.. ఇందిరానగర్ చిన్న బ్రిడ్జి నుంచి ఎడమవైపు మొదటి లైన్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ఇదే కాంట్రాక్టర్ ద్వారా ఇందిరానగర్‌లోని నోబుల్ స్కూల్, ఇంద్ర స్కూల్ పరిసర ప్రాంతాల్లో కూడా కొత్త సిమెంట్ రోడ్లు మంజూ రయ్యాయని వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆశు, అమీర్, దేవులపల్లి యాదగిరి, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.





# ఫైనల్‌కు గుజరాత్ టైటాన్స్!

## రాజస్థాన్ పై 7 వికెట్ల తేడాతో గెలుపు

## వేగంగా శతక్కొట్టిన శుభ్‌మన్ గిల్..

## వైభవ్ మెరుపు ఇన్నింగ్స్ వృథా

ఐపీఎల్ 2026 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం ముల్లాన్‌పూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో ఏకపక్షంగా సాగిన క్వాలిఫయర్–2లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో గుజరాత్ టైటాన్స్ సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లతో 96) చెలరేగగా.. రవీంద్ర జడేజా(45 నాటౌట్), డోనవన్ ఫెరీరా(38 నాటౌట్) రాణించారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో కగిసో రబాడ, జాసన్ హోల్డర్ రెండేసి వికెట్లు



తీయగా.. మహమ్మద్ సిరాజ్, కగిసో రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం గుజరాత్ టైటాన్స్ 18.4 ఓవర్లలో 3 వికెట్లకు 219 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 104) సెంచరీతో రాణించగా.. సాయి సుదర్శన్(32 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ 167 పరుగుల భాగస్వామ్యంతో రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్, బ్రిజేష్ శర్మ తలో వికెట్ తీసారు. ఈ ఓటమితో రాజస్థాన్ రాయల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించగా.. ఆదివారం జరిగే ఫైనల్లో ఆర్‌సీబీతో గుజరాత్ టైటాన్స్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఓటమితో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ఒంటరి పోరాటం వృథా అయ్యింది. టాపార్డర్ బ్యాటర్ల నుంచి అతనికి సరైన సహకారం లభించలేదు. వెనువెంటనే వికెట్లు కోల్పోయినా.. వైభవ్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 31 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఈ బేబీ బాస్.. మరో 15 బంతుల్లోనే 96 పరుగులకు చేరుకున్నాడు. కానీ రబాడ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి మరోసారి 4 పరుగుల దూరంలో సెంచరీని చేజార్చుకున్నాడు. వైభవ్ కాసేపు క్రీజులో ఉన్నా.. పవర్ ప్లేలో సరైన సహకారం లభించినా ఫలితం మరోలా ఉండేది.

### భారత క్రికెట్‌లోకి వైభవ్ సూర్యవంశీ ఆగమనం

ఐపీఎల్‌లో పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న ఈ సంచలన ఆటగాడిపై తాజాగా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా లోకంలో దావానలంలా వ్యాపించాయి. రాజస్థాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగి ఐపీఎల్ 2026 సీజన్‌ను ఊపేస్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటతీరుకు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అవుతోంది. మొన్నటి ఎలిమినేటర్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు బాది ఈ యువ సంచలనం సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రపంచంలోనే అత్యుత్తమ కెప్టెన్, బౌలర్ అయిన పాట్ కమిన్స్ సైతం మూడు ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగి కూడా వైభవ్‌ను కట్టడి చేయలేకపోయానంటూ చేతులెత్తేయడం ఈ కుర్రాడి సత్తాకు నిదర్శనం. ఆ



మ్యాచ్‌లో క్యాచ్ అవుట్ కాకుండా ఒక్క బౌండరీ కొట్టి ఉంటే, క్రిస్ గేల్ పేరిట ఉన్న మరికొన్ని రికార్డులు కరిగిపోయేవి. ఇప్పటికే ఒకే సీజన్‌లో 65 సిక్సర్లు బాది, గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును ఈ చిచ్చరపిడుగు ఎప్పుడో బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం అడుగు పెట్టకుండానే, ఐపీఎల్ వేదికగా ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లను వణకిస్తున్న వైభవ్ సూర్యవంశీని తక్షణమే భారత జట్టులోకి తీసుకోవాలంటూ సోషల్ మీడియాలో అభిమానులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో టీం ఇండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. రాబోయే జులై నెలలో ఇంగ్లాండ్ వేదికగా జరిగే టీ20 సిరీస్ ద్వారా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులోకి అరంగేట్రం చేయడం ఖాయమని గవాస్కర్ స్పష్టం చేశాడు. అప్పటివరకు ఈ అద్భుతమైన ఆటగాడిని ప్రత్యర్థి జట్లకు దొరకకుండా బీసీసీఐ ఒక రహస్య ఆయుధంగా దాచిపెడుతోందని గవాస్కర్ పేర్కొనడం గమనార్హం.

## బీసీసీఐ రూల్స్‌ను మరింత కఠినతరం

ఐపీఎల్ 2026 ఫైనల్‌కి ముందు బీసీసీఐ రూల్స్‌ను మరింత కఠినతరం చేసింది. బీసీసీఐ తీసుకున్న నిర్ణయంతో ఆటగాళ్లు షాక్‌కు గురయ్యారు. బీసీసీఐ యాంటి కరెప్షన్ విభాగం తాజాగా తమ దృష్టికి వచ్చిన కొన్ని కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇకపై మ్యాచ్ సమయంలో ప్లేయర్లు కానీ, సపోర్ట్ స్టాఫ్ గ్లాసెస్‌లో లైవ్ స్ట్రీమింగ్, మెసెజ్‌లు పంపడం–రిసీవ్ చేసుకోవం.. ఆడియో – వీడియో కాల్స్ వంటి అధునాతన కమ్యూనికేషన్ ఫీచర్లు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. మొబైల్ డేటా లేదా వైఫై ద్వారా పనిచేసే ఈ డివైజ్‌లను కమ్యూనికేషన్ డివైజ్‌లను కమ్యూనికేషన్ డివైజ్, ఆడియో – వీడియో డివైజ్ కింద పరిగణిస్తున్నట్లు





కానీ తమ స్మార్ట్ గాగుల్స్‌ని సెక్యూరిటీలో అప్పగించాలని.. వాటిని వాడటం నిషేధం అంటూ బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలకు తెలిపింది. ఇంకో రెండు రోజుల్లో ఐపీఎల్ 2026 ఫైనల్ జరగనుంది. మే 29 అంటే ఈ రోజు క్వాలిఫయర్ 2 మ్యాచ్‌తో ఫైనల్ రేసులో నిలుచునే జట్టు ఖరారు కానుంది. అయితే, ఈ సీజన్ ముగింపునకు వచ్చిన తర్వాత బీసీసీఐ తీసుకున్న ఓ కీలక నిర్ణయం అందరికీ పెద్ద షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇదో బిగ్ వార్నింగ్ అనే చెప్పొచ్చు. ఈ నిర్ణయంతో బీసీసీఐ ఆటగాళ్లపై ఎంత పెద్ద నిఘా పెట్టిందో కూడా అర్థమవుతోంది. ఐపీఎల్ 2026 ముగింపు దశలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటగాళ్లు, మ్యాచ్ అధికారుల కోసం కొత్త నిబంధన అమల్లోకి తీసుకొచ్చింది. బీసీసీఐ నిఘా వ్యవస్థ యాంటీ కరప్షన్ యూనిట్ తాజాగా స్మార్ట్ సన్ గ్లాసెస్ వినియోగింపై నిషేధం విధించింది. బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలకు పంపిన సర్క్యులర్‌లో కొన్ని కంపెనీలు ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్‌కు స్మార్ట్ గాగుల్స్‌ను మార్కెట్ చేస్తున్నాయని గుర్తించినట్లు తెలిపింది. అయితే, ఈ స్మార్ట్ గ్లాసెస్‌పై నిషేధం ఎందుకు విధించారంటే.. ఈ స్మార్ట్ బీసీసీఐ తెలిపింది. ఈ కారణంతోనే ఈ స్మార్ట్ గాగుల్స్‌ను బీసీసీఐ పూర్తిగా నిషేధించింది. బీసీసీఐ రూల్స్ ప్రకారం మ్యాచ్ ఉన్న రోజు ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ తమ మొబైల్స్, స్మార్ట్ వాచ్‌లతో పాటు స్మార్ట్ గ్లాసెస్‌ను కూడా సెక్యూరిటీ వద్ద అప్పగించాల్సిందే. ఒకవేళ అలా అప్పగించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కూడా బీసీసీఐ హెచ్చరించింది. ఈ సీజన్‌లో ఇప్పటికే సపోర్ట్ స్టాఫ్ మ్యాచ్ లైవ్ సమయంలో మొబైల్ ఫోన్‌తో కనిపించడం పెద్ద వివాదమైంది. రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమీ భిందర్ మ్యాచ్ సమయంలో డగౌట్‌లో మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ కెమెరాకు చిక్కాడు. దీంతో అతడికి రూ. లక్ష జరిమానాతో పాటు వార్నింగ్ కూడా ఇచ్చారు. ఐపీఎల్ 2026లో హనీ ట్రాప్ వార్తలు రావడంతో బీసీసీఐ రూల్స్‌ని కఠినతరం చేసింది. అనుమతి లేకుండా రాత్రిళ్లు బయటకు వెళ్లడాన్ని కూడా బీసీసీఐ నిషేధించింది. భద్రతా కారణాలతో పాటు హనీ ట్రాప్ భయాల దృష్ట్యా ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ హోటల్ గదుల్లో గెస్ట్‌లను ఆహ్వానించడాన్ని కూడా బీసీసీఐ నిలిపివేసింది.

## స్మృతి మంధాన గోల్డెన్ డకౌట్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో స్మృతి ఇన్నింగ్స్ తొలి బంతికే డకౌట్ అయింది. ఇప్పటి వరకు టీమిండియా తరఫున ఇన్నింగ్స్ తొలి బంతికే ఎవ్వరూ డకౌట్ కాలేదు.. ఈ చెత్త రికార్డు అందుకున్న తొలి బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్, యస్తికా భాటియా రాణించడంతో భారత్ భారీ స్కోర్ చేసి 38 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. ఐసీసీ మహిళల టీ 20 వరల్డ్‌కప్ ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ఆడుతోంది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా చెమ్స్‌ఫోర్డ్‌లో గురువారం తొలి మ్యాచ్ జరగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా టెంపరరీ కెప్టెన్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది. టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభించిన స్మృతి మంధాన తొలి బంతికే అవుటయింది. ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ వేసిన బంతిని డిఫెండ్ చేయగా అది చార్లీ డీన్ చేతుల్లోకి వెళ్లింది. దాంతో స్మృతి మంధాన మొదటి బంతికే డకౌట్ అయింది. టీమిండియా ఉమెన్స్ టీ20 చరిత్రలో మొదటి బంతికే డకౌట్ అయిన తొలి బ్యాటర్‌గా చెత్త రికార్డును మూటగట్టుకుంది. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో భారత మహిళల తరఫున అత్యధిక పరుగులు చేసిన స్మృతి మంధానకు ఇది ఆరో డకౌట్. టీమిండియా ఉమెన్స్ జట్టులో టీ20ల్లో అత్యధిక డకౌట్స్ అయిన ప్లేయర్‌గా మాత్రం షెఫాలీ వర్మ ముందు వరుసలో ఉంది. షెఫాలీ వర్మ ఏడు డకౌట్లతో మొదటి స్థానంలో ఉండగా.. టీమిండియా కెప్టెన్ హర్మత్ ప్రీత్ కౌర్ 6, స్మృతి మంధాన 6, జెమీమా రోడ్రిగ్స్ 6, దీప్తి శర్మ ఆరుసార్లు డకౌట్ అయ్యి ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. ఇక తొలి టీ20 మ్యాచ్‌కి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ దూరమైంది. ఎలాంటి గాయం కానీ, ఫిట్‌నెస్ సమస్య కానీ లేదని.. కేవలం విశ్రాంతి కోసమే ఆమె దూరమైనట్లు టాస్ సమయంలో



స్మృతి మంధాన తెలిపింది. మిగతా మ్యాచ్‌లకు హర్మన్ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలి బంతికే వికెట్ కోల్పోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో మంచి స్కోరే నమోదు చేసింది. షెఫాలీ వర్మ కూడా 2 పరుగులకే అవుటవ్వడంతో మొదటి ఓవర్‌లోనే భారత్ ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఆ తర్వాత యస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్ కలిసి టీమిండియా స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. భాటియా 54, రోడ్రిగ్స్ 69 పరుగులు చేయగా ఆఖర్లో దీప్తి శర్మ 22 పరుగులు చేయడంతో భారత్ 188/7 పరుగులు చేసింది. భారత్ అందించిన 189 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ వికెట్ కీపర్ ఎమీ జోన్స్ 67 పరుగులతో పోరాడినప్పటికీ 20 ఓవర్లలో 150/8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో టీమిండియా 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ఆధిపత్యంలో ఉంది.





## సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న పంత్

లక్నో సూపర్ జెయింట్స్ సంచలన ప్రకటన చేసింది. తమ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తికాక ముందే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ సీజన్‌లో లక్నో జట్టు పంత్ నాయకత్వంలో ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తనను తప్పించాల్సిందిగా పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంచైజీ అంగీకరిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తిగా ముగియకముందే.. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని ఆ ఫ్రాంచైజీ అధికారికంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఐపీఎల్ 2026లో పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జెయింట్స్ దారుణ ప్రదర్శన చేసింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో పంత్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. "లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని రిషభ్ పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంచైజీ అంగీకరించింది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అంత ఈజీ కాదు. కెప్టెన్‌గా రిషభ్ పంత్ ఇప్పటివరకు ఫ్రాంచైజీకి గొప్పగా సేవలందించాడు" అని లక్నో సూపర్ జెయింట్స్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. వచ్చే సీజన్‌కు ముందు టీమ్‌ను పునర్నిర్మించడంపై తాము ఫోకస్ పెట్టినట్లు వెల్లడించింది. కాగా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కెరీర్ ఆరంభించిన రిషభ్ ఫంత్.. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు అనూహ్యంగా ఆ జట్టును వీడాడు. దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వచ్చేశాడు. ఇతర జట్లతో పోటీ పడి మరి లక్నో సూపర్ జెయింట్స్.. రికార్డు ధర రూ.27 కోట్లు వెచ్చించి.. పంత్‌ను దక్కించుకుంది. వెంటనే కెప్టెన్‌ను చేసింది. అయితే కెప్టెన్‌గా, ఆటగాడిగా పంత్ పూర్తిగా విఫలమయ్యాడు. లక్నో సూపర్ జెయింట్స్ రిషభ్ పంత్ సారథ్యంలో గత సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్ చేరకుండానే నిష్క్రమించింది. ఈ సీజన్‌లో అయితే ఇంకా దారుణ ప్రదర్శన చేసింది. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మొత్తంగా పత్ సారథ్యంలో లక్నో.. రెండు సీజన్లలో కలిపి కేవలం 10 మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. మరోవైపు బ్యాటర్‌గా కూడా పంత్ విఫలమయ్యాడు. ఐపీఎల్ 2025లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం 269 పరుగులు చేసిన అతడు.. ఈ ఏడాది 312 పరుగులు సాధించాడు. దీంతో విమర్శలపాలయ్యాడు.

## గుజరాత్ బౌలర్లకు ప్యాట్ కమిన్స్ విలువైన సలహా

అందరి కళ్ళు రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పైనే ఉన్నాయి. అతని విధ్వంసకర బ్యాటింగ్‌ను అడ్డుకోవడానికి గుజరాత్ బౌలర్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఒక విలువైన సలహాను అందించాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఫామ్ చూస్తుంటే ఏ బౌలర్‌కైనా చెమటలు పట్టడం ఖాయం. బౌలర్ల నామరూపాలు లేకుండా చేస్తూ మైదానంలో అతను సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్



హైదరాబాద్ బౌలింగ్‌ను ముక్కలు ముక్కలు చేసిన వైభవ్, ఇప్పుడు అదే ముల్లాన్‌పూర్ పిచ్‌పై గుజరాత్‌తో తలపడనున్నాడు. దీంతో గుజరాత్ బౌలింగ్ విభాగం అతడిని ఎలా అవుట్ చేయాలనే దానిపై తీవ్రంగా బుర్ర బద్దలు కొట్టుకుంటోంది. ఏ చిన్న తప్పు చేసినా మ్యాచ్ చేజారిపోతుందనే భయం గుజరాత్ క్యాంప్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ స్థాయి బౌలర్, సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం వైభవ్ సూర్యవంశీ దెబ్బకు తల్లడిల్లిపోయాడు. ఎలిమినేటర్ పోరులో బంతిని ఎక్కడ వేసినా సరే, వైభవ్ దాన్ని స్టాండ్స్‌లోకి పంపించడమే పనిగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే సీనియర్ బౌలర్ అయిన కమిన్స్ తన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 64 పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. వైభవ్ బ్యాటింగ్ ధాటికి కమిన్స్ ఎంతగా అల్లాడిపోయాడో ఈ గణాంకాలే చెబుతున్నాయి. "వైభవ్ సూర్యవంశీకి వేరే ఎక్కడ బంతి వేసినా వృథానే. అతడిని కట్టడి చేయాలంటే యార్కర్లు, స్లో బంతులు మాత్రమే ఏకైక మార్గం." అని ఎలిమినేటర్ ఓటమి అనంతరం ప్యాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాను అనుభవించిన పరాభవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈరోజు జరగబోయే క్వాలిఫయర్ 2 మ్యాచ్ కోసం గుజరాత్ బౌలర్లకు కమిన్స్ ఒక కీలకమైన రహస్యాన్ని చెప్పాడు. ముల్లాన్‌పూర్ పిచ్‌పై వైభవ్‌ను ఎదుర్కోవాలంటే కేవలం ఖచ్చితమైన యార్కర్లు, చాకచక్యమైన స్లోయర్ బంతులు మాత్రమే ఉపయోగపడతాయని తెలిపాడు. లైన్ అండ్ లెంగ్త్ కొద్దిగా తప్పినా అతను ఉపేక్షించడని హెచ్చరించాడు. మరి ఈరోజు మ్యాచ్‌లో గుజరాత్ బౌలర్లు కమిన్స్ ఇచ్చిన ఈ సలహాను పాటిస్తారా? లేక వైభవ్ విధ్వంసానికి బలవుతారా? అనేది చూడాలి. క్వాలిఫయర్ 2 పోరులో గెలిచిన జట్టు మే 31న జరిగే గ్రాండ్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. టైటిల్ పోరుకు అర్హత సాధించాలంటే గుజరాత్ జట్టు ముందుగా వైభవ్ సూర్యవంశీ అనే అతిపెద్ద అడ్డంకిని దాటాల్సి ఉంటుంది. ఈ రసవత్తర పోరులో విజయం ఎవరిని వరిస్తుందో కొన్ని గంటల్లో తేలిపోనుంది.

సాక్ష్యం



## నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన వెంకీ కుడుముల వాట్ నెక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్. థమన్, అనిరుధ్ రవిచందర్, న్యూ గై ఇన్ టౌన్ 'ఇట్లు అర్జున' మెస్మరైజింగ్ ఫస్ట్ సింగిల్ హాయ్ రే

స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల తన నిర్మాణ సంస్థ వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం 'ఇట్లు అర్జున'. "న్యూ గై ఇన్ టౌన్" అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, మహేష్ ఉప్పల దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది అనౌన్స్‌మెంట్ వీడియో, ప్రోమోతో అంచనాలు పెంచిన మేకర్స్, తాజాగా ఫస్ట్ సింగిల్ హాయ్ రే ను విడుదల చేస్తూ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన ఈ పాట యూత్‌ఫుల్ ఎనర్జీతో, క్యాచీ ట్యూన్‌తో ఆకట్టుకుంటోంది. ఎస్. థమన్ ఈ పాటను స్ట్రాంగ్ ఎలక్ట్రానిక్, హిప్‌హాప్ బీట్స్‌తో ఫాస్ట్ పేస్డ్ రిథమ్ నంబర్‌గా కంపోజ్ చేశారు. ట్రెండీ రిథమ్స్‌తో పాటు క్లాసికల్ టచ్, బ్రైట్ ఇన్‌స్ట్రుమెంటేషన్ పాటకు మోడ్రన్ & సోల్‌ఫుల్ ఫీల్ తీసుకొచ్చాయి. అనిరుధ్ రవిచందర్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాఫ్ట్ ఎమోషన్స్ నుంచి హై ఎనర్జీ హుక్స్ వరకు ఆయన వాయిస్ పాట మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. సంజన ఆలపించిన కర్ణాటిక్ టచ్ నోట్స్, హర్ష వర్ధన్ ర్యాప్ సెగ్మెంట్ పాటకు కొత్త లేయర్స్‌ను జోడించాయి. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం సింపుల్‌గా, హార్ట్‌ఫుల్‌గా ఉండి హీరోయిన్‌ను దూరం నుంచి ప్రేమించే హీరో భావాలను అందంగా వ్యక్తపరిచింది. ప్రోమోలో ఛాలెంజింగ్ పాత్రతో ఆకట్టుకున్న అనీష్, 'హాయ్ రే' పాటలో మరో కొత్త కోణాన్ని చూపించాడు. ముఖ్యంగా డ్యాన్స్‌లో తన నేచురల్ ఫ్లో, క్లీన్ మూవ్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. హిప్‌హాప్ స్టైల్‌లో ఆయన చేసిన డ్యాన్స్ విజువల్‌గా ఫ్రెష్ ఫీల్ ఇస్తోంది. అనస్వర రాజన్ తన ఎలిగెన్స్‌తో పాట మూడ్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయింది. థమన్ ఎనర్జిటిక్ కంపోజిషన్, అనిరుధ్ మ్యాజికల్ వాయిస్, అనీష్ స్టైలిష్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ కలిసి 'హాయ్ రే'ను ఇన్‌స్టంట్ లైకబుల్ ఫస్ట్ సింగిల్‌గా నిలబెట్టాయి. యూత్‌ఫుల్, ఎమోషనల్, అడిక్టివ్ ఫీల్‌తో ఈ పాట మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న 'ఇట్లు అర్జున'కు 'హాయ్ రే' సాంగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

## సంజయ్ రావ్ పుట్టిన రోజు సందర్భంగా 'హిట్ అండ్ రన్' ఫస్ట్ లుక్ రిలీజ్

క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లకు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆడియెన్స్ డిఫరెంట్ కంటెంట్‌ను ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లకు మరింత డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో త్వరలో రానున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. శ్రీ




ఉరుకుంద ఈరణ్ణ స్వామి సమర్పణలో సతీష్ రెడ్డి అల్లం ఎంటర్టైన్మెంట్, శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్రియేషన్స్ బ్యానర్‌ల మీద సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ఫినిష్ చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. సంజయ్ రావ్ పుట్టిన రోజు సందర్భంగా 'హిట్ అండ్ రన్' సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సంజయ్ రావ్ ఇంటెన్స్ లుక్, ఆ గాయాలు, రక్తంతో నిండిపోవడం చూస్తుంటే 'హిట్ అండ్ రన్' ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉండబోతోందని అర్థం అవుతోంది. త్వరలోనే 'హిట్ అండ్ రన్' టీజర్‌ను విడుదల చేయబోతోన్నారు. టీజర్ వచ్చిన తరువాత మూవీ మీద ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరుగుతాయని మేకర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు

అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు.



## లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ ప్రజెంట్స్, సందీప్ కిషన్, జేసన్ సంజయ్ "సిగ్మా" జూలై 31న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్

లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'సిగ్మా' చిత్రం ప్రపంచవ్యాప్తంగా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. అనౌన్స్మెంట్ నాటి నుంచే సినీ వర్గాల్లో, ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా, టీజర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. టీజర్ ఇప్పటికే 20 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సినిమాపై అంచనాలను పెంచింది. లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ.. "జూలై 31న 'సిగ్మా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉంది. సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకులకు ఇది ఒక కొత్త సినీ అనుభూతిని అందిస్తుందని నమ్ముతున్నాం. దర్శకుడిగా తొలి చిత్రానికే జేసన్ సంజయ్ మంచి స్పష్టత, అంకితభావం, నమ్మకంతో పనిచేశారు. ఈ విజన్‌ను సాకారం చేయడానికి నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో కష్టపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు 'సిగ్మా'ను తీసుకురావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అన్నారు. దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ.. "సిగ్మా నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన ప్రయాణం. నా విజన్‌ను నమ్మి, ప్రతి దశలోనూ అండగా నిలిచిన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో నిబద్ధతతో పనిచేశారు. వారందరికీ నా ధన్యవాదాలు. జూలై 31న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాం. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను పంచుకోబోతున్నాం" అన్నారు. భారీ స్థాయిలో రూపొందిన ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కేవల్ ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. హరిహరసుతన్ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్నారు. చిత్ర ఆడియో హక్కులను సరేగమా సొంతం చేసుకోగా, డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. త్వరలో ఆడియో లాంచ్, ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అధికారిక వివరాలు వెల్లడించనున్నారు.





## పెద్దిపై అసత్య ప్రచారం

### ఇద్దరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

'పెద్ది'పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు సమాచారం. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా విషయంలో టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా దీనిపై ఆన్‌లైన్ వేదికగా అసత్య ప్రచారం చేస్తోన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసింది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు 'పెద్ది'పై ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నట్లు టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆధారాలను సేకరించిన చిత్రబృందం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే చిత్ర నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న విషయం తెలిసిందే. సినిమా కాపీరైట్‌కు సంబంధించి చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన మద్రాసు హైకోర్టు వెకేషన్ బెంచ్ తాజాగా మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలు చేపట్టినట్లు అయింది. ఇప్పుడు ఇలా సోషల్ మీడియాలోనూ చిత్రబృందం యాక్టివ్‌గా ఉంటూ నిశితంగా పరిశీలించి నెగెటివిటీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది

## క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక

సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసండ్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది? అసలు మరీచిక ఎవరు? సంజుపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత



పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷-లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. ద్వితీయార్ధంలో వచ్చే మలుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ. అసలేది నిజమనే ఉత్సుకత రేకెత్తిస్తుంది. దర్శకుడు లాజిక్స్ గురించి పట్టించుకోనేలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తులు ఏ కథ చెబితే అది పోలీసులు విని అక్కడిక్కడికే కేసుపై ఓ నిర్ణయానికొచ్చేస్తుంటారు. ఆ కేసులో ఉన్న వ్యక్తుల్ని, పరిసరాల్ని కనీసం ఆరా తీయడం కానీ, వివరాలు తెలుసుకోవడం కానీ కనిపించదు. దాంతో తెరపై జరిగే తతంగం అంతా నాటకీయంగానే అనిపిస్తుంది . మొత్తంగా ఈ కథలో థ్రిల్ ఉంది కానీ, తెరపైకి దాన్ని ఇంకాస్త బలంగా చూపించివుంటే బాగుండేది.

## దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్- సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

తమిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380